ప్రతి అక్షరం ప్రజాహితం

RNI No: APTEL -2023/89112 www.andhrapragathi.com

నేటి ఆంధ్రప్రగతి

తెలుగు దినపత్రిక

సంపుటి - 02 సంచిక -282 పేజీలు - 08 వెల - 04/- శుక్రవారం 22 ఆగస్టు 2025

# నాలా చట్టం రద్దు



## ఎపి కేబినేట్ కీలక నిర్ణయాలు

- మొత్తం 33 అజెండా అంశాలకు ఆమోదం
- రాజధాని పరిధి 29 గ్రామాల్లో రూ.904 కోట్లతో అభివృద్ధి
- పర్యాటక ప్రాజెక్టులకు ప్రభుత్వ భూముల కేటాయింపు
- డిప్యూటేషన్, ఔట్‌సోర్సింగ్ ప్రాతిపదికన 2,778 పోస్టుల భర్తీ
- మండలి వెంకట కృష్ణారావు అధికార భాషా సంఘం'గా మార్పు
- వేస్ట్ రీసైక్లింగ్ పాలసీ...
- నాలా చట్టానికి ఆమోదం
- కేబినేట్ వివరాలు వెల్లడించిన యంత్రి పార్థసారథి

**అమరావతి, ఆగస్టు 21,,ఆంధ్ర ప్రగతి** మంత్రివర్గ సమావేశంలో మొత్తం 33 అజెండా అంశాలకు ఆమోదం లభించింది. 51వ సీఆర్‌డీఏ సమావేశం ప్రతిపాదనలకు మంత్రివర్గం ఆమోద ముద్ర వేసింది. రాజధాని పరిధి 29 గ్రామాల్లో రూ.904 కోట్లతో మౌలిక వసతుల కల్పనకు పచ్చజెండా ఊపింది. ఏపీ సర్క్యులర్ ఎకానమీ, వేస్ట్ రీసైక్లికింగ్ పాలసీ (4.0) 2025–30కి ఆమోదం తెలిపింది. చంద్రబాబు అధ్యక్షతన సచివాలయంలో నిర్వహించిన సమావేశంలో పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. పర్యాటక ప్రాజెక్టులకు ప్రభుత్వ భూముల కేటాయింపు మార్గదర్శకాలకు ఆమోద ముద్ర వేసింది. సీఆర్‌డీఏ పరిధిలో వివిధ సంస్థలకు భూకేటాయింపులపై మంత్రివర్గ ఉపసంఘం సిఫార్సులకు మంత్రివర్గం ఆమోదం తెలిపింది. గ్రామ, వార్డు సచివాలయాల్లో డిప్యూటేషన్, ఔట్‌సోర్సింగ్ ప్రాతిపదికన 2,778 పోస్టుల భర్తీకి గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. అధికార భాషా సంఘం పేరును 'మండలి వెంకట కృష్ణారావు అధికార భాషా సంఘం'గా మార్పునకు ఆమోదం తెలిపింది.జలవనరులశాఖ పనులకు సంబంధించి మరో 11 అంశాలకు కూడా గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది మంత్రివర్గం.. ఏపీ సర్క్యులర్ ఎకానమీ, వేస్ట్ రీసైక్లింగ్ పాలసీకి ఆమోదం తెలపగా.. సాగుభూమిని వ్యవసాయేతరంగా మార్పునకు నాలా చట్ట సవరణలకు ఆమోదం తెలిపింది కేబినెట్.. 51వ సీఆర్డీఏ సమావేశం ప్రతిపాదనలకు కేబినెట్ ఆమోదం తెలిపింది.. సీఆర్డీఏ పరిధిలో సంస్థలకు భూకేటాయింపునకు ఆమోదం లభించగా.. మంత్రి వర్గ ఉపసంఘం సిఫార్సులకు కేబినెట్ ఆమోదం తెలిపింది..కేబినెట్ నిర్ణయాలను మీడియాకు మంత్రి కొలుసు పార్థసారథి వివరించారు.. ఆంధ్రప్రదేశ్ సర్క్యులర్ ఎకానమీ.. 4.0 ప్రతిపాదనకు కేబినెట ఆమోదం తెలిపింది అన్నారు. మిగతా2లో...

## ఉపరాష్ట్రపతి పదవికి జస్టిస్ సదర్శన్ రెడ్డి

# నామినేషన్

### - నామినేషన్ కార్యక్రమంలో పాల్గొన్న సోనియా, ఖర్గే



**న్యూఢిల్లీ, ఆగస్టు 21,,ఆంధ్ర ప్రగతి** విపక్ష ఇండియా కూటమి ఉపరాష్ట్రపతి అభ్యర్థిగా సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ బీ సుదర్శన్ రెడ్డి గురువారం నామినేషన్ దాఖలు చేశారు. నామినేషన్‌కు చివరి తేదీ కావడంతో కాంగ్రెస్ అగ్రనేతల సమక్షంలో తన నామినేషన్ పత్రాలను రిటర్నింగ్ అధికారికి సమర్పించారు. నామినేషన్ కార్యక్రమానికి కాంగ్రెస్ చీఫ్ మల్లికార్జున ఖర్గే, సోనియా గాంధీ, రాహుల్ గాంధీ సహా పలువురు ఇండియా కూటమి నేతలు హాజరయ్యారు. మిగతా2లో...

## నేడు బీహార్, బెంగాల్లో

# మోడీ పర్యటన

### - రెండు రాష్ట్రాల్లో 18 వేల కోట్ల ప్రాజెక్టులకు శ్రీకారం



**న్యూఢిల్లీ, ఆగస్టు 21,,ఆంధ్ర ప్రగతి** భారత ప్రధాని నరేంద్ర మోదీ బీహార్, పశ్చిమ బెంగాల్ రాష్ట్రాల్లో శుక్రవారం పర్యటించనున్నారు. పర్యటన సందర్భంగా రెండు రాష్ట్రాల్లో 18 వేల కోట్ల ప్రాజెక్టులను ప్రారంభించనున్నారు. బీహార్‌లో 13 వేల కోట్ల రూపాయల ప్రాజెక్టులను, పశ్చిమ బెంగాల్‌లో 5,200 కోట్ల రూపాయల ప్రాజెక్టులను ప్రారంభించనున్నారు. బీహార్ పర్యటన సందర్భంగా రెండు రైళ్లను ప్రారంభిస్తారు. గయ, ఢిల్లీల మధ్య తిరిగే అమ్రిత్ భారత్ మిగతా2లో...

## భారత్‌లో పెట్టుబడులు

# పెట్టండి

### - విదేశాంగ మంత్రి జైశంకర్



2లో

## ఎన్‌డిఎ అభ్యర్థికి మద్దతు

# జగన్ నిర్ణయం

### దీనిపై రెండో ఆలోచన లేదు: బొత్స



**రాజమండ్రి, ఆగస్టు 21,,ఆంధ్ర ప్రగతి** ఉపరాష్ట్రపతి ఎన్నికల్లో ఎన్డీఏ అభ్యర్థికి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధినేత వైఎస్ జగన్ మద్దతు ప్రకటించారు.. ఈ విషయమై రాజమండ్రిలో మీడియాతో మాట్లాడిన మాజీ మంత్రి, వైసీపీ ఎమ్మెల్సీ బొత్స సత్యనారాయణ.. కీలక వ్యాఖ్యలు చేశారు.. ఉపరాష్ట్రపతి ఎన్నికల్లో వైసీపీ స్టాండ్ పై క్లారిటీ ఇచ్చారు.. రాజ్యాంగ బద్ధమైన పదవులకు నెంబర్ గేమ్ ఉండకూడదనేది వైసీపీ విధానమని స్పష్టం చేశారు బొత్స.. పార్టీ ఆవిర్భావం నుంచి ఇదే విధానాన్ని కొనసాగిస్తున్నాం.. గతంలో కాంగ్రెస్ హయాంలో రాష్ట్రపతిగా ప్రణబ్ ముఖర్జీకి జగన్ మద్దతు ఇచ్చారు.. మిగతా2లో...



## అందుకే ఆయన

# విశ్వంభరుడు

### అన్న చిరుకు పవన్ జన్మదిన శుభాకాంక్షలు

**అమరావతి, ఆగస్టు 21,,ఆంధ్ర ప్రగతి** అన్నింటినీ భరించే శక్తి తన సోదరుడు, నటు–డు చిరంజీవి సొంతమని, అందుకే ఆయన విశ్వంభరుడు అని ఏపీ డిప్యూటీ– సీఎం పవన్ కల్యాణ్ పేర్కొన్నారు. విజయాన్ని వినమ్రతతో, అపజయాన్ని సవాలుగా స్వీకరించే పట్టు–దల ఆయన్నుంచే నేర్చుకున్నానని తెలిపారు. శుక్రవారం చిరంజీవి పుట్టినరోజు సందర్భంగా ఆయనకు శుభాకాంక్షలు తెలియజేశారు చిరంజీవిగా ప్రేక్షకులను మిగతా2లో...



## పాసైన ఆన్‌లైన్ గేమింగ్ బిల్లు..

### - అన్ని రకాల మనీ గేమ్స్‌పై నిషేధం

**న్యూఢిల్లీ, ఆగస్టు 21,,ఆంధ్ర ప్రగతి** ఆన్‌లైన్ గేమింగ్ బిల్లు 2025 .. పార్లమెంట్‌లో పాసైంది. ఇవాళ రాజ్యసభలో ఆ బిల్లుకు ఆమోదం దక్కిం ది. విపక్షాలు తీవ్ర ఆందోళన చేపడుతున్న నేపథ్యంలోనే బిల్లును పాస్ చేశారు. మిగతా2లో...

# కాళేశ్వరం నివేదికపై చర్యలేంటి?

### ప్రభుత్వ వివరణ కోరిన హైకోర్టు కేసీఆర్, హరీశ్‌రావు పిటిషన్లపై వాదనలు -విచారణ నేటికి వాయిదా

–హైదరాబాద్ **ఆగస్టు 21,,ఆంధ్ర ప్రగతి** కాళేశ్వరం ఎత్తిపోతల పథకం నిర్మాణంలో భాగమైన మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీల నిర్మాణాలపై రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన విచారణ కమిషన్ నివేదికపై చర్యలు ఎలా ఉంటాయో తెలపాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని హైకోర్టు ఆదేశించింది. సుప్రీంకోర్టు రిటైర్డు న్యాయమూర్తి జస్టిస్ పీసీ ఘోష్ నివేదికను అసెంబ్లీలో ప్రవేశపెట్టి చర్చ చేశాక ఏం చేయాలో నిర్ణయం తీసుకుంటారా? లేదంటే అసెంబ్లీలో ప్రవేశపెట్టడానికి ముందే చర్యలపై నిర్ణయం తీసుకుంటారా? అని ఆరా తీసింది. కీలకమైన ఈ అంశంపై శుక్రవారం జరిగే విచారణలో వివరాలు తెలపాలని ప్రభుత్వాన్ని ఆదేశించింది. ఇప్పటికిప్పుడే జవాబు చెప్పలేమని



## జర్నలిస్టుల భూములపై

# సుప్రీం తుది తీర్పు

### - గతంలో ఇచ్చిన తీర్పుపై రివ్యూ తిరస్కరణ



**న్యూఢిల్లీ, ఆగస్టు 21,,ఆంధ్ర ప్రగతి** తెలంగాణలో హౌసింగ్ సొసైటీలకు సుప్రీంకోర్టులో మరోసారి చుక్కెదురైంది. జిహెచ్ఎంసి పరిధిలో భూకేటాయింపుల్ని రద్దు చేస్తూ 2024లో ఇచ్చిన తీర్పుపై దాఖలైన రివ్యూ పిటిషన్లను సుప్రీం

# నేడు బీహార్, బెంగాల్లో మోడీ పర్యటన

(మొదటి పేజీ తరువాయి)

ఎక్స్‌ప్రెస్ రైలును.. వైశాలి, కోధర్మల మధ్య తిరిగే బుద్ధిస్ట్ సర్క్యూట్ -ట్రైన్‌ను మోదీ ప్రారంభిస్తారు. అంతేకాకుండా ఎన్‌హెచ్ 31పై 8.15 కిలోమీటర్ల పొడవైన ఆంటా - సిమారియా బ్రిడ్జిని, గంగానదిపై 1.86 కిలోమీటర్ల ఆరు లైన్ల బ్రిడ్జిని కూడా ఆయన ప్రారంభిస్తారు. గంగానదిపై ఆరు లైన్ల బ్రిడ్జి కారణంగా మొకామా నుంచి బెగుసరాయ్‌కి డైరెక్ట్ కనెక్టివిటీ- ఏర్పడనుంది. ఈ బ్రిడ్జిల నిర్మాణం కోసం ప్రభుత్వం ఏకంగా 13వేల కోట్ల రూపాయలు ఖర్చు చేసినట్లు- బీహార్ ప్రభుత్వం చెబుతోంది.'ఈ బ్రిడ్జి కారణంగా ఆ ఏరియాల్లో ఆర్థిక వ్యవస్థ మెరుగుపడుతుంది. ఉత్తర బీహార్ అభివృద్ధి చెందుతుంది. ఇక్కడి వారు ముడి సరుకుల కోసం ఇతర అవసరాల కోసం జార్ఖండ్, దక్షిణ బీహార్ మీద ఎక్కువగా ఆధారపడుతున్నారు. వారికి చాలా మేలు జరుగుతుందని ఓ ప్రకటనలో ప్రభుత్వం తెలిపింది. ఇక, పశ్చిమ బెంగాల్‌లో కొత్తగా నిర్మితమైన మెట్రో ట్రైన్ సర్వీసులను ప్రధాని మోదీ ప్రారంభిస్తారు. మధ్యాహ్నం 4.15 గంటలకు మెట్రో సర్వీసును ప్రారంభిస్తారు. అంతేకాదు.. జెస్సోర్ రోడ్ నుంచి జై హింద్ భీమన్బందర్ ఎయిర్ పోర్టు వరకు మెట్రో రైలులో ప్రయాణిస్తారు.

# భారత్‌లో పెట్టుబడులు పెట్టండి: విదేశాంగ మంత్రి జైశంకర్

**న్యూఢిల్లీ, ఆగస్టు 21.,ఆంధ్ర ప్రగతి** భారత్‌లో పెట్టుబడులు పెట్టాలని రష్యా కంపెనీలకు భారత విదేశాంగ శాఖ మంత్రి జైశంకర్ ఆహ్వానం పలికారు. తద్వారా వ్యాపారాన్ని మరింత విస్తృత పరుచుకోవాలన్నారు. రష్యా నుంచి చమురు కొనుగోళ్లు నిలిపేయాలని.. లేదంటే అధిక పన్నులు విధిస్తామని భారత్‌పై అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ బెదిరింపులకు దిగుతున్న నేపథ్యంలో జయశంకర్ రష్యా పర్యటన కొనసాగుతోంది. రష్యాలో పర్యటిస్తున్న జైశంకర్.. రష్యా ఫస్ట్ డిప్యూటీ ప్రైమ్ మినిస్టర్ డెనిస్ మంటురోవ్‌తో భేటీ అయ్యారు. వాణిజ్యం, ఆర్థిక, సాంకేతిక, సాంస్కృతిక అంశాలపై చర్చలు జరిపారు. భౌగోళిక రాజకీయ సవాళ్లను ఎదుర్కొనేందుకు రష్యా, భారత్‌లు కొత్త మార్గాలు అన్వేషించాలని ఈ సందర్భంగా జయశంకర్ పిలుపునిచ్చారు. ఇరుదేశాలు ద్వైపాక్షిక వాణిజ్యాన్ని మరింత విస్తరించుకోవడంతోపాటు వివిధ అంశాల్లో సహకరించుకోవాలని జైశంకర్ అన్నారు. భారత్ వేగంగా అభివృద్ధి చెందుతోన్న ఆర్థికవ్యవస్థ అని చెప్పిన జయశంకర్.. మేక్ ఇన్ ఇండియా వంటి కార్యక్రమాలతో విదేశీ వాణిజ్యానికి భారత్ కొత్త ద్వారాలు తెరిచిందన్నారు. భారత్‌లో రష్యా కంపెనీల వ్యాపార విస్తరణకు ఇది మరింత దోహదం చేస్తుందన్నారు. కాగా, ఈ ఏడాది చివరన భారత్‌లో రష్యా అధ్యక్షుడు పుతిన్ పర్యటించనున్నారు.

# అందుకే ఆయన విశ్వంభరుడు

(మొదటి పేజీ తరువాయి)

రంజింపచేసి ధ్రువ తారగా వెలుగొందుతున్న మా అన్నయ్యకు ప్రేమ పూర్వక జన్మదిన శుభాకాంక్షలు. ఆయన తమ్ముడిగా పుట్టడం అదృష్టమైతే.. ఆయన కష్టాన్ని చిన్నప్పటి నుంచి చూస్తూ పెరగడం ఒక గొప్ప అనుభవం. వెల కట్టలేని జీవిత పాఠం. సాధారణ కుటుంబం నుంచి వచ్చిన చిరంజీవి ఒక అసాధారణ వ్యక్తిగా విజయాలు సాధించి ఎల్లలు దాటి కీర్తిప్రతిష్ఠలు సాధించడం నాకే కాదు.. నాలాంటి ఎందరికో స్ఫూర్తి. చిరంజీవి కీర్తికి పొంగిపోలేదు, విమర్శలకు కుంగిపోనూ లేదు. పితృ సమానుడైన అన్నయ్యకు, మాతృ సమానురాలైన వదినకు భగవంతుడు సంపూర్ణ ఆయుస్సుతో కూడిన ఆరోగ్య సంపదను ప్రసాదించాలని మనసారా కోరుకుంటున్నా అని పవన్ పేర్కొన్నారు. ఈ మేరకు జనసేన పార్టీ తమ సోషల్ మీడియాలో పోస్టు పెట్టింది. ఫొటోలు షేర్ చేసింది. చిరంజీవి పుట్టినరోజును పురస్కరించుకుని 'విశ్వంభర' టీమ్ అభిమానులకు కానుక ఇచ్చింది. ఆ మూవీ గ్లింప్స్‌ను తాజాగా రిలీజ్ చేసింది. వశిష్ఠ తెరకెక్కిస్తున్న ఈ సోషియో ఫాంటసీ చిత్రం వచ్చే ఏడాది వేసవిలో ప్రేక్షకుల ముందుకు రానుంది. 'మెగా 157' (వర్కింగ్ -టైటిల్) పేరును శుక్రవారం ప్రకటించనున్నారు. ప్రత్యేక వీడియో రానుంది. దర్శకుడు అనిల్ రావిపూడి తెరకెక్కిస్తున్న చిత్రమిది.

# ఎన్‌డిఎ అభ్యర్థికి మద్దతు జగన్ నిర్ణయం

(మొదటి పేజీ తరువాయి)

ఇప్పుడు అదే విధంతో ఎన్డీఏ ఉపరాష్ట్రపతి అభ్యర్థికి మద్దతిస్తాం అని స్పష్టం చేశారు.. అయితే, తెలుగు అభ్యర్థికి మద్దతు ఇవ్వాలని తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి చేసిన అభ్యర్థన పరిగణలోకి తీసుకునేది కాదని కొట్టిపారేశారు. ఉపరాష్ట్రపతిగా ఎన్డీఏ అభ్యర్థి ఎన్నిక ఏకగ్రీవం చేయాలని భావించిన బీజేపీ.. ఎన్డీఏ కూటమితో పాటు-.. ఇతర పార్టీల నేతలతోనూ సంప్రదింపులు జరిపింది.. అయితే, ఇండియా కూటమి అభ్యర్థిని ప్రకటించడంతో.. ఎన్నికలు అనివార్యం అయ్యాయి.. ఎన్డీఏ ఉపరాష్ట్రపతి అభ్యర్థి కూడా దక్షిణాదికి చెందినవారు కదా? అని ప్రశ్నించారు వైసీపీ ఎమ్మెల్సీ బొత్స సత్యనారాయణ.. రక్షణ మంత్రి రాజ్‌నాథ్‌సింగ్.. వైఎస్ జగన్‌కు ఫోన్ చేసి ఈ ఎన్నికను ఏకగ్రీవం చేయాలని కోరారు. ఇండియా కూటమి తన అభ్యర్థిని బరిలోకి దింపాలని నిర్ణయించడంతో పోటీ-అనివార్యమైందని తెలిపారు. ఎన్డీఏ అభ్యర్థిగా మహారాష్ట్ర గవర్నర్, తమిళనాడుకు చెందిన సీపీ రాధాకృష్ణన్‌ను రంగంలోకి దింపుతున్నామని.. ఆయన్ను బలపరచాలని వైఎస్ జగన్‌ను కోరారు. దీనిపై సానుకూలంగా స్పందించిన జగన్.. పార్టీలో మాట్లాడుకుని నిర్ణయం తీసుకుంటామని చెప్పారు.. ఆ తర్వాత ఎన్డీఏ అభ్యర్థికి మద్దతు ప్రకటించారు.. ప్రస్తుతం వైసీపీకి లోక్‌సభలో నలుగురు, రాజ్యసభలో ఏడుగురు.. మొత్తం 11 మంది సభ్యుల బలం ఉన్న విషయం విదితమే..

# పాసైన ఆన్‌లైన్ గేమింగ్ బిల్లు..

(మొదటి పేజీ తరువాయి)

ఎటువంటి చర్చ లేకుండానే బిల్లుకు పచ్చజెండా ఊపారు. కేంద్ర ఐటీశాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ ఈ బిల్లును ప్రవేశపెట్టారు. ఆన్‌లైన్‌లో జరిగే అన్ని రకాల మనీ గేమ్స్‌ను నిషేధిస్తూ ఈ బిల్లును రూపొందించారు. అయితే ఈ బిల్లు ద్వారా ఈస్పోర్ట్స్, ఆన్‌లైన్ సోషల్ గేమింగ్‌ను మాత్రం ప్రమోట్ చేస్తున్నారు.విపక్ష సభ్యులు ఇచ్చిన సవరణలను తోసిపుచ్చుతూ.. ఇవాళ రాజ్యసభలో ఆ బిల్లుకు ఆమోదం దక్కింది. ఆన్‌లైన్ గేమింగ్ బిల్లుకు బుధవారం లోక్‌సభలో క్లియరెన్స్ దక్కిన విషయం తెలిసిందే. ఆన్‌లైన్ మనీ గేమ్స్, బ్యార్ బ్యాంక్స్, ఫైనాన్షియల్ ఇన్‌స్టిట్యూషన్స్‌కు చెందిన వాణిజ్య ప్రకటనపై కూడా నిషేధం విధించారు. డబ్బులు డిపాజిట్ చేసి ఆన్‌లైన్ మనీ గేమ్స్ ఆడే విషయం తెలిసిందే. గెలిస్తే ఎక్కువ డబ్బులు వస్తాయన్న ఆశతో ఈ క్రీడల పట్ల ఆసక్తి పెరుగుతోంది.

# ఈతకు వెళ్లిన ముగ్గురు విద్యార్థుల దుర్మరణం



**రాజంపేట,ఆగస్టు 21.,ఆంధ్ర ప్రగతి** అన్నమయ్య జిల్లాలో విషాదం చోటుచేసుకుంది. రాజంపేట మండలం బాలరాజుపల్లిలో ఈతకు వెళ్లి ముగ్గురు ఎంబీఏ విద్యార్థులు మృతిచెందారు. ఊబిలో చిక్కుకుని చనిపోయారు. పోలీసులు ఘటనాస్థలికి చేరుకుని వివరాలు సేకరించారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. ఎగువన కురిసిన వర్షాలతో బాలరాజుపల్లి సమీపంలోని చెయ్యేరు నదిలోకి వరదనీరు చేరింది. నదిలో ఈత కొట్టేందుకు అన్నమాచార్య యూనివర్సిటీ-కి చెందిన 8 మంది ఎంబీఏ ద్వితీయ సంవత్సర విద్యార్థులు వెళ్లారు. మృతులను రాజంపేటకు చెందిన దిలీప్ మణికుమార్ (22), ఒంటిమిట్టకు చెందిన కొత్తూరు చంద్రశేఖర్‌రెడ్డి (22),

# నాలా చట్టానికి ఆమోదం

(మొదటి పేజీ తరువాయి)

వేస్ట్ మేనేజ్మెంట్ కు సంబంధించి.. చెత్త నుంచి సంపద సృష్టికి సంబంధించిన పాలసీకి కేబినెట్ గ్రీన్ సిగ్నల్ వచ్చిందన్నారు.. పర్యావరణాన్ని కాపాడుకునే ఉద్దేశంతో వ్యర్థాలని రిసైక్లింగ్ కి వాడుకునే విధంగా చెత్త నుంచి సంపదని సృష్టించే విధంగా మంత్రివర్గం ఆమోదించిదం జరిగిందని.. దీని ద్వారా పరిశ్రమలు నెలకొల్పుకునేందుకు ఉపయోగపడ నుందని వెల్లడించారు.. టూరిజం అభివృద్ధిలో భాగంగా భూ కేటాయింపులకి కేబినెట్ ఆమోదం తెలిపిందని.. వీటి ద్వారా యువతకి ఉద్యోగ ఉపాధి అవకాశాలు రానున్నాయని పేర్కొన్నారు. ఇక, వ్యవసాయ భూమిని వ్యవసాయేతర అవసరాల కోసం మార్పు చేసే నాలా చట్టాన్ని రద్దుకు కేబినెట్ ఆమోదం తెలిపిందన్నారు.. భూ మార్పిడి ద్వారా వచ్చిన ఆదాయాన్ని ఆ ప్రాంత అభివృద్ధి కి వినియోగించాలి... గుంటూరులోని మున్సిపల్ భూమిని టిడిపి పార్టీ కార్యాలయానికి 33 సంవత్సరాలు లీజుకు ఇవ్వడానికి, ఎకరానికి 1000 రూపాయల చొప్పున దీన్ని 99 సంవత్సరాలు పాటు- పొడిగించుకునే వెసులుబాటు- కల్పిస్తూ మంత్రి మండలి ఆమోదం తెలిపిందన్నారు.. 44 ప్యాకేజీ ప్రకారం అమరావతిలో పనులనే బిడ్డర్ల కు ఇవ్వటం కోసం ఆమోదం లభించింది.. అమరావతి రాజధాని చుట్టూ ఉన్న 25 గ్రామాల పరిధిలో రాజధాని తో సమానంగా ఇన్ఫ్రాస్ట్రక్చర్ అభివృద్ధి కోసం ఆమోదం తెలిపారు.

# ఉపరాష్ట్రపతి పదవికి జస్టిస్ సదర్శన్ రెడ్డి నామినేషన్

(మొదటి పేజీ తరువాయి)

జస్టిస్ సుదర్శన్ రెడ్డి నామినేషన్‌ను బలపరుస్తూ సోనియా సహా 20 మంది ఎంపీలు సంతకాలు చేశారు. మరోవైపు అధికార ఎన్డీఏ కూటమి ఉప రాష్ట్రపతి అభ్యర్థిగా సీపీ రాధాకృష్ణన్ బుధవారం నామినేషన్ దాఖలు చేసిన విషయం తెలిసిందే. ప్రధాని నరేంద్ర మోదీ పలువురు కేంద్ర మంత్రుల సమక్షంలో ఆయన నామినేషన్ పత్రాలను రిటర్నింగ్ అధికారికి సమర్పించారు. జగదీప్ ధన్‌ఖడ్ రాజీనామాతో ఖాళీ ఏర్పడిన ఉపరాష్ట్రపతి పదవికి సెప్టెంబర్ 9న ఎన్నిక జరగనుంది. లోక్‌సభ, రాజ్యసభ సభ్యులతో కూడిన ఎలక్టోరల్ కాలేజీలో బీజేపీ నేతృత్వంలోని ఎన్డీఏ కూటమికి స్పష్టమైన మెజారిటీ- ఉంది. ఈ నేపథ్యంలో రాధాకృష్ణన్ విజయం లాంఛన ప్రాయమేనని రాజకీయ వర్గాలు భావిస్తున్నాయి. సంఖ్యా బలం దృష్ట్యా చూస్తే ఆయన ఎన్నిక ఏకపక్షంగా జరిగే అవకాశాలే ఎక్కువగా ఉన్నాయి. ఉప రాష్ట్రపతి ఎన్నికలో తమ ఉమ్మడి అభ్యర్థిగా జస్టిస్ బీ సుదర్శన్ రెడ్డి పేరును విపక్ష ఇండియా కూటమి ప్రకటించడంతో బీజేపీ నేతృత్వంలోని ఎన్డీఏలో ముఖ్యంగా దక్షిణాది భాగస్వామ్య పక్షాలలో ఇబ్బందికర పరిస్థితి ఏర్పడింది. సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తిని, దేశంలోని ప్రముఖ న్యాయకోవిదుడిని తమ ఉమ్మడి అభ్యర్థిగా ఇండియా కూటమి ప్రకటించి తాము ఈ ఎన్నికల్లో లాంఛనంగా పోటీ చేయడం లేదన్న సందేశాన్ని ఎన్డీఏకి బలంగా పంపించాయి. లోక్‌సభ, రాజ్యసభలలో అధికార ఎన్డీఏ కూటమికి అనుకూలంగా సంఖ్యాబలం స్పష్టంగా కనపడుతున్నప్పటికీ వ్యూహాత్మకంగా తాము ఎంపిక చేసిన అభ్యర్థితో కొన్ని రాజకీయ పార్టీలు పునరాలోచనలో పడే అవకాశం లేకపోలేదని ఇండియా కూటమి అంచనా వేస్తోంది. ఇది సైద్ధాంతిక సమరమని డీఎంకే ఎంపీ కనిమొళి అభివర్ణించారు. ఆర్ఎస్ఎస్ నేపథ్యం ఉన్న వ్యక్తికి వ్యతిరేకంగా రాజ్యాంగాన్ని గౌరవించే అభ్యర్థిని తాము ఉమ్మడిగా ఎంపికచేశామని ఆమె పేర్కొన్నారు. అయితే తమిళనాడులోని కోయంబత్తూరు నుంచి రెండుసార్లు ఎంపీగా పనిచేసిన సీపీ రాధాకృష్ణన్‌ని తమ అభ్యర్థిగా ఎన్డీఏ నామినేట్ చేసి ఎంకే స్టాలిన్ నాయకత్వంలోని డీఎంకేలో గందరగోళాన్ని సృష్టించేందుకు ప్రయత్నించింది. తమిళనాడులో తమిళుల ఆత్మగౌరవం అన్నది చాలా భావోద్వేగాలతో ముడిపడిన అంశం కావడంతో స్థానిక సెంటిమెంటుకు, జాతీయ రాజకీయ లెక్కలకు మధ్య గీత గీయాల్సిన పరిస్థితి డీఎంకేకి ఏర్పడింది. విపక్షాల ఉమ్మడి అభ్యర్థికే తమ మద్దతని ప్రకటించిన డీఎంకే తమ నిర్ణయాన్ని రాజకీయంగా నిర్వచించాల్సిన తప్పు భాషాపరంగా లేక ప్రాంతీయ ఆత్మగౌరవంతోనో చూడకూడదని పేర్కొంది. నలుగురు రాజ్యసభ సభ్యులున్న భారత రాష్ట్ర సమితి(బీఆర్ఎస్) ఉప రాష్ట్రపతి అభ్యర్థిపై తన వైఖరిని ఇంకా నిర్ణయించలేదు. ఈ ఎన్నికల్లో ఎవరికి మద్దతు ఇవ్వాలన్న అంశంపై పార్టీ అధ్యక్షుడు కే చంద్రశేఖర్ రావు నిర్ణయం తీసుకుంటారని తెలిపారు. ఇక వైఎస్ జగన్మోహన్ రెడ్డి సారథ్యంలోని వైఎస్ఆర్‌సీపీ తాను ఎన్డీఏ అభ్యర్థికే మద్దతు ఇస్తున్నట్లు- ప్రకటించింది. తమ అభ్యర్థికి మద్దతు ఇవ్వాలన్న ఇండియా కూటమి అభ్యర్థనను ఆ పార్టీ రాజ్యసభ సభ్యుడు వైవీ సుబ్బారెడ్డి తిరస్కరించారు. తాము ఎన్డీఏ అభ్యర్థికే మద్దతు ఇవ్వనున్నట్లు- తెలిపారు. రాజ్‌నాథ్ సింగ్ తమను సంప్రదించారని, ఎన్డీఏ అభ్యర్థికి మద్దతు ఇస్తామని ఆయనకు మాట ఇచ్చామని సుబ్బారెడ్డి చెప్పారు. ఒడిశాకు చెందిన బిజూ జనతా దళ్(బీజేడీ) ఉప రాష్ట్రపతి ఎన్నికలో తమ వైఖరిపై ఎటువంటి నిర్ణయం తీసుకోలేదు. మద్దతు కోసం నవీన్ పట్నాయక్ పార్టీని ఇండియా కూటమి నాయకులు ఇప్పటివరకు సంప్రదించలేదని సంబంధిత వర్గాలు తెలిపాయి.

# కాళేశ్వరం నివేదికపై చర్యలేంటి?

అడ్వొకేట్ జనరల్ ఎ.సుదర్శన్‌రెడ్డి చెప్పడంతో విచారణ శుక్రవారానికి వాయిదా పడింది. జస్టిస్ పినాకి చంద్ర ఘోష్ సారథ్యంలో విచారణ కమిషన్ ఏర్పాటు జీవో 6ను, కమిషన్ గత నెల 31న సమర్పించిన నివేదికలను రద్దు చేయాలని కోరుతూ బీఆర్ఎస్ చీఫ్, మాజీ సీఎం కేసీఆర్, ఇరిగేషన్ శాఖ మాజీ మంత్రి టి. హరీశ్‌రావు హైకోర్టును ఆశ్రయించారు.గురువారం చీఫ్ జస్టిస్ ఏకే సింగ్, జస్టిస్ జి.ఎం. మొహియుద్దీన్‌లతో కూడిన డివిజన్ బెంచ్ ఎదుట సుదీర్ఘ వాదనలు జరిగాయి. పిటిషనర్ల తరఫున సుప్రీంకోర్టు సీనియర్ న్యాయవాదులు ఆర్యం సుందరం, దామా శేషాద్రి నాయుడు వాదించారు. కమిషన్ నివేదిక ఏకపక్షంగా ఉంది. సాక్షిగా విచారణకు పిలిచి వివరాలు కోరితే పిటిషనర్లు కమిషన్‌కు చెప్పారు. ఇతర సాక్షులు అభియోగాలు చేసి ఉంటే ఎంక్వయిరీస్ ఆఫ్ కమిషన్ యాక్ట్-1952లోని సెక్షన్ 8-బి కింద పిటిషనర్లకు నోటీసు ఇవ్వలేదు. తమపై ఆరోపణలు చేసిన వాళ్లను క్రాస్ ఎగ్జామ్ చేసేందుకూ కమిషన్ నోటీసులు ఇవ్వలేదు. కమిషన్ విచారణకు ఆఖరి సాక్షి కేసీఆర్. అప్పటికే తమపై ఎవరైనా ఆరోపణలు చేసి ఉంటే ఆ విషయాలపై కమిషన్ కేసీఆర్‌ను ప్రశ్నించాలి. అలా చేయలేదు. ప్రతిపక్షంలో ఉండగా కాంగ్రెస్ పార్టీ కాళేశ్వరంపై లేనిపోని విమర్శలు చేసింది. అధికారంలోకి రాగానే మేడిగడ్డ పిల్లర్ బీటలు వారడాన్ని అడ్డం పెట్టుకుని విచారణ కమిషన్‌ను నియమించింది.కుట్రతో 2024 మార్చి 14న జీవో 6 ద్వారా కమిషన్ ఏర్పాటు చేసింది. మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీల ప్రణాళిక, డిజైన్, నిర్మాణంపై కమిషన్ విచారణ చట్ట వ్యతిరేకంగా సాగింది. 2007లో ప్రాణహిత-చేవెళ్ల సుజల ప్రవంతి ప్రాజెక్టు నిర్మించాలని ఉమ్మడి ఏపీ సర్కార్ నిర్ణయించింది. మహారాష్ట్ర అభ్యంతరం చెప్పడంతో ముందుకు సాగలేదు. 2014లో తెలంగాణ రాష్ట్రం ఏర్పాటుతో సెంట్రల్ పబ్లిక్ సెక్టార్ సంస్థతో సర్వే జరిగింది. మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల వద్ద బ్యారేజీల నిర్మాణాలతో కాళేశ్వరం లిఫ్ట్ ప్రాజెక్టుకు పిటిషనర్ కేసీఆర్ సీఎంగా ఉండగా క్యాబినెట్ ఆమోదం చెప్పింది. సెంట్రల్ వాటర్ కమిషన్, కేంద్ర పర్యావరణ మంత్రిత్వ శాఖ, టెక్నికల్ అడ్వైజరీ కమిటీ అనుమతులు కూడా ఇచ్చాయి. అయితే, కేసీఆర్ స్వయంగా ప్రాజెక్ట్ ప్రదేశాలను ఎంపిక చేశారని తప్పుగా కమిషన్ తేల్చింది. కేబినెట్ ఆమోదం లేదని కూడా చెప్పడం సరికాదు. పరిపాలనా అనుమతులు కూడా ఉన్నాయి. కాంట్రాక్టర్లకు అనుకూలంగా, అదనపు పనులకు ఆదేశాలిచ్చామని కమిషన్ చెప్పడం వాస్తవం కాదు.

# రెవెన్యూ శాఖకు రెండు విభాగాల్లో స్కోచ్ అవార్డులు

## ఢిల్లీలో వచ్చేనెల 20న ప్రదానం

**అమరావతిఆగస్టు 21.,ఆంధ్ర ప్రగతి** ఏపీ రెవెన్యూ శాఖ రెండు విభాగాల్లో 2025 ఏడాదికి గాను ప్రతిష్టాత్మక స్కోచ్ అవార్డులను కైవసం చేసుకుంది. ఆన్ లైన్ కోర్ట్ మేనేజ్మెంట్ సిస్టమ్, రీసర్వే 2.0కు అవార్డులు లభించాయి. వచ్చే నెల 20 వ తారీఖున ఢిల్లీలో జరిగే ప్రతిష్టాత్మక స్కోచ్ సమ్మిట్ లో అవార్డుల ప్రదానోత్సవం జరుగుతుంది. ఏపీ రెవెన్యూ శాఖకు జాతీయ స్థాయిలో గౌరవం దక్కడం సంతోషాన్ని కలిగించిందని రాష్ట్ర రెవెన్యూ, రిజిస్ట్రేషన్ మరియు స్టాంప్స్ శాఖామంత్రి అనగాని సత్యప్రసాద్ తెలిపారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే గత వైసీపీ ప్రభుత్వంలో నిర్వీర్యమైన రెవెన్యూ శాఖను తిరిగి బలోపేతం చేసే దిశగా, ముఖ్యమంత్రి నారా చంద్ర బాబు నాయుడు దిశానిర్దేశంలో అమలు చేసిన వినూత్న సంస్కరణల ఫలితంగా ఈ 2 స్కోచ్ అవార్డులు దక్కాయి అనడంలో సందేహం లేదన్నారు. గత 14 నెలలుగా రెవెన్యూ శాఖలో విప్లవాత్మకమైన మార్పులు తీసుకువస్తున్నామని మంత్రి అనగాని సత్యప్రసాద్ చెప్పారు. క్షతఃఃమ (ఆన్‌లైన్ కోర్ట్ మేనేజ్మెంట్ సిస్టమ్)ను ప్రారంభించి రెవెన్యూ కోర్టు వ్యవహారాలను డిజిటలైజ్ చేసి కేసుల పరిష్కారంలో పారదర్శకత, వేగం పెంచామన్నారు. రెవెన్యూ కోర్టుల్లో కేసుల పెండెన్సీని తగ్గించామన్నారు. పౌరులకు సులభమైన యాక్సెస్ కల్పించామన్నారు. ఈ సిస్టమ్ కారణంగా అధికారుల సమయ పాలనలో బాధ్యత పెరిగిందన్నారు. పౌరులు ఆఫీసుల చుట్టూ తిరగాల్సిన అవసరం తగ్గిందన్నారు. రాష్ట్ర స్థాయి పాలసీ మానటరింగ్‌కు విశ్లేషణాత్మక డేటా లభ్యమౌతుందన్నారు. ముఖ్యంగా గత వైకాపా హయాంలో తప్పులతడకగా జరిగిన రీసర్వే 1.0 ద్వారా తలెత్తిన భూవివాదాలతో ప్రజలు ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొన్నారని మంత్రి అనగాని సత్యప్రసాద్ చెప్పారు . రీ సర్వే జరిగిన గ్రామల్లో గ్రామసభలు నిర్వహించగా 2 లక్షల 80 వేల అర్జీలు వచ్చాయన్నారు. వాటన్నింటినీ పరిష్కరించామన్నారు. రీ సర్వే 2.0లో ఎటు-వంటి తప్పిదాలకు అస్కారం లేకుండా పకడ్బందీగా నిర్వహిస్తున్నామన్నారు. ఈసారి ప్రతి మండలంలోని ఒక గ్రామాన్ని పైలెట్ ప్రాజెక్ట్ గా తీసుకొని గత ప్రభుత్వంలో జరిగిన తప్పులకు ఆస్కారం లేకుండా పక్కా ప్రణాళికయుతంగా రీ సర్వేను చేస్తున్నామన్నారు. ప్రతి గ్రామాన్ని బ్లాకులుగా విభజించి ఒక్కో బ్లాక్ లో 200 నుండి 250 ఎకరాల వరకు రీ సర్వే చేస్తున్నామన్నారు. ఒక్కో బ్లాక్ కు ఇద్దరు సర్వేయర్లు, ఒక వీఆర్వో, ఒక వీఆర్ ఏను ఇచ్చామని, ఆ బ్లాక్ లో ఉన్న రైతులందరితో కలిపి ఒక వాట్సప్ గ్రూపు ఏర్పాటు-చేశామని చెప్పారు. రోజుకు 20 ఎకరాలు మాత్రమే సర్వే చేస్తున్నామని, సర్వే చేసే ముందు అందరికీ నోటీ-సులు ఇచ్చి వారికి ముందుగానే సమాచారం ఇస్తున్నామని తెలిపారు. రీ సర్వే 2.0ను 2027 డిసెంబర్ నాటికి పూర్తి చేస్తామని చెప్పారు. రెవెన్యూ పరిపాలనను ప్రజలకు చేరువ చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం అనుసరిస్తున్న ఉత్తమ విధానాలకు స్కోచ్ అవార్డులు నిదర్శనమన్నారు. రెవెన్యూ శాఖ అధికారులు, సిబ్బంది చేసిన కృషి ఫలితమే ఈ అవార్డులు అని సగర్వంగా తెలియజేస్తున్నానన్నారు. మంత్రి అనగాని సత్యప్రసాద్ రెవెన్యూ శాఖ స్పెషల్ సీఎస్, సీసీఎల్ఏ జయలక్ష్మి, సర్వే శాఖ డైరెక్టర్ ప్రభాకర్ రెడ్డికి ప్రత్యేక అభినందనలు తెలిపారు.

# జర్నలిస్టుల భూములపై సుప్రీం తుది తీర్పు

(మొదటి పేజీ తరువాయి)

కోర్టు తోసిపుచ్చింది. ఎంపీలు, ఎంఎల్ఏలు, జర్నలిస్టు తదితర సొసైటీల తరఫున ముకుల్ రోహత్గీ, సిద్ధార్థ్ లూథ్రా సహా మొత్తం 8 మంది వాదించారు. 2008లో కేటాయింపులు జరిపి నిర్మాణాలు కూడా చేపట్టారని ఇప్పుడు వేరే చోట-కు వెళ్లలేరంటూ వాదించారు. కరుణ, దయతో ఈ విషయాన్ని పరిగణలోకి తీసుకోవాలని జస్టిస్ దీపాంకర్ దత్తా, జస్టిస్ అగస్టీన్ జార్జ్ మసీహ్ ధర్మాసనాన్ని కోరారు. రూ.8 నుంచి 30 వేల జీతాలుండే




జర్నలిస్టుల్ని రూ.2.5 లక్షలు (జీతాలు, అలవెన్సులు) పొందే ఎంపీలు, ఎంఎల్ఏలు, ఐఏఎస్‌లతో సమానంగా చూస్తున్నారని వాదించారు. జర్నలిస్టులది ప్రత్యేక తరగతి అని, ప్రజాస్వామ్య నాలుగో స్తంభంగా పనిచేస్తారని కోర్టుకు విన్నవించారు. అయినా ధర్మాసనం పట్టించుకోలేదు.

# "ఉల్లాస్... అక్షరాంధ్ర"లో అందరూ భాగస్వాములవ్వాలి.

## జిల్లా పరిషత్ సీఈవో సుబ్బారెడ్డి.




**ఆంధ్ర ప్రగతి నంద్యాల ఆగస్టు 21:**
రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన "ఉల్లాస్... అక్షరాంధ్ర" కార్యక్రమాన్ని జిల్లాలో పటిష్టంగా నిర్వహించడంలో జిల్లా మరియు మండల స్థాయి అధికారులందరూ భాగస్వాములవ్వాలన్నారు.
గురువారం స్థానిక కలెక్టరేట్ ఆవరణంలోని పిజిఆర్ఎస్ హాలులో "ఉల్లాస్... అక్షరాంధ్ర" కార్యక్రమం పై జిల్లా స్థాయి ఒకరోజు శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించారు.
ఈ సందర్భంగా సీఈఓ మాట్లాడుతూ ... రాష్ట్రవ్యాప్తంగా గతంలో జి ఎస్ డబ్ల్యు ఎస్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన కాస్ట్ సర్వే ద్వారా నంద్యాల జిల్లాలో మొత్తం 3,02,050 మంది వయోజన నిరక్షరాసులు గుర్తించబడ్డారని తెలిపారు. వారిలో మొదటి విడతలో 1,00,686 మందిని ఈ సంవత్సరంలో అక్షరాసులుగా మార్చేందుకు సంబంధిత శాఖల సహకారంతో యాక్షన్ ప్లాన్ రూపొందించాల్సిన అవసరం ఉందన్నారు. రాబోయే మూడేళ్లలో మొత్తం నిరక్షరాస్యులను అక్షరాసులుగా మార్చి, నంద్యాల జిల్లాను రాష్ట్రంలో అగ్రస్థానంలో నిలపడం ప్రభుత్వ లక్ష్యమని చెప్పారు. గత ఏడాది ఉల్లాస్ కార్యక్రమం కింద జిల్లాలోని 28 మండలాల్లో డ్వాక్రా మహిళా సంఘాల ద్వారా 26,785 మందికి అక్షరాస్యత కల్పించామని తెలిపారు. ప్రస్తుతం జరుగుతున్న రెండో విడత కార్యక్రమంలో డి ఆర్ డి ఎ, డ్వామా, మెప్మా శాఖల ద్వారా 100686 మంది శిక్షణ మరియు బోధన ఇచ్చేలా ప్రణాళిక రూపొందించడం జరిగిందన్నారు. ఒక్కో వాలంటీర్ టీచర్‌కు 10 మంది లెర్నర్ల కేటాయింపు ఆగస్టు నుండి 2026 ఫిబ్రవరి 20 వరకు 100 గంటల తరగతులు రెండు ప్రాథమిక పుస్తకాలు, ఐదు మోడల్ పేపర్లు ఫైనాన్షియల్, డిజిటల్, ఫంక్షనల్, లీగల్ లిటరసీపై శిక్షణ ఇస్తారని చెప్పారు. శిక్షణ పొందిన వారికి 2026 మార్చిలో పరీక్ష నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ పరీక్షలో ఉత్తీర్ణులైన వారికి నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఓపెన్ స్కూలింగ్ న్యూ ఢిల్లీ వారిచే ధ్రువ పత్రములు ఇవ్వడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పనిచేసిన స్వచ్ఛంద ఉపాధ్యాయులకు కూడా ప్రశంసా పత్రాలు అందజేయడం జరుగుతుందన్నారు.
ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారికి వయోజన విద్యాశాఖ సహాయ సంచాలకులు మరియు పర్యవేక్షకులు రిసోర్స్ పర్సన్స్ గా వ్యవహరించి ఉల్లాస్ కార్యక్రమము యొక్క ఉద్దేశాలు లక్ష్యాలు అనుసరించవలసి పద్ధతులు వయోజన నిరక్షరాస్యులను వయోజన విద్యా కేంద్రాల వైపు




ఆకర్షించే పద్ధతులు గురించి వివరించడం జరిగినది. ఈ కార్యక్రమంలో వయోజన విద్య ఉప సంచాలకులు చంద్రశేఖర్ రెడ్డి, డి ఆర్ డి ఏ పథక సంచాలకులు శ్రీధర్ రెడ్డి, జిల్లా విద్యాశాఖ అధికారి జనార్దన్ రెడ్డి, డ్వామా పథక సంచాలకులు సూర్యనారాయణ, డి ఎల్ డి ఓ శివారెడ్డి, వయోజన విద్యాశాఖ నోడల్ అధికారి బీవీ భాస్కర్ రెడ్డి, వయోజన విద్యాశాఖ సిబ్బంది, 28 మండలాల ఎంపీడీవోలు ఎంఈఓలు, డిఆర్డిఏ ఏపీఎంలు, డ్వామా ఏపీవోలు, మెప్మా అధికారులు పాల్గొన్నారు.

# జిల్లాకు మంజూరైన యూరియా ఇతర జిల్లాలు, రాష్ట్రాలకు అక్రమ రవాణా జరగరాదు.

### రైతులకు ఇచ్చే రాయితీ యూరియా పరిశ్రమలకు వాడరాదు.

### యూరియా అక్రమ రవాణాపై అధికారులు పకడ్బందీ చర్యలు చేపట్టాలి. -జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియ.

**ఆంధ్ర ప్రగతి నంద్యాల, ఆగస్టు 21:**
నంద్యాల జిల్లాకు మంజూరైన రాయితీ యూరియా ఇతర జిల్లాలు, రాష్ట్రాలకు అక్రమ రవాణా జరగరాదని... ఇందుకు అవసరమైన పటిష్ట నిఘా మరియు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా సంబంధిత అధికారులను ఆదేశించారు. గురువారం స్థానిక కలెక్టరేట్లోని తన ఛాంబర్ నందు యూరియా అక్రమ రవాణాపై వ్యవసాయ శాఖ, పోలీస్, సివిల్ సప్లై, ఇండస్ట్రీస్, విజిలెన్స్, జెడి పశుసంవర్ధక శాఖ, పొల్యూషన్ బోర్డ్ అధికారులతో కలెక్టర్ జిల్లా స్థాయి సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.... రైతు బాగుంటే రాష్ట్రం, దేశం బాగుంటుందన్న ఉద్దేశంతో ప్రభుత్వం రైతుల సంక్షేమానికి కృషి చేస్తోందన్నారు. రైతులు వేసే పంటలకు సరిపడే రాయితీ యూరియా వారికి అందించడం జరుగుతుందన్నారు. నంద్యాల జిల్లాలో కొంతమంది. రైతులకిచ్చే రాయితీ యూరియాను



దారి మళ్లించి ఇతర జిల్లాలు, రాష్ట్రాలకు తరలిస్తున్నట్లు తమ దృష్టికి వచ్చిందన్నారు. ఈ సమస్యను పూర్తిగా నివారించేందుకు సంబంధిత అధికారులు అందరూ ప్రత్యేక చర్యలు తీసుకొని బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. రైతులకు ఇచ్చే రాయితీ యూరియా పంట పొలాలకు మాత్రమే వాడాలని, యూరియాను ఇతర అవసరాలకు ఉపయోగించడం మంచిది కాదన్నారు. నంద్యాల పట్టణంలో రాయితీ యూరియాను వివిధ రకాల పరిశ్రమలైన పౌల్ట్రీ ఫీడ్, క్యాటిల్ ఫీడ్, ఆల్కహాల్, ఫ్లై వుడ్ ఇండస్ట్రీస్, ప్లేట్, వస్త్ర పరిశ్రమ మరియు సోప్స్ తయారీ వంటి అవసరాలకు ఉపయోగిస్తున్నట్లు గుర్తించడం జరిగిందన్నారు. ఇలా చేయడం వల్ల రైతులకు యూరియా సమస్య తలెత్తే అవకాశం ఉందని ఇకనుంచి ఇలాంటి కార్యక్రమాలను పూర్తిగా అరికట్టాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. యూరియా అక్రమ రవాణా నివారణకు సంబంధించి మండల స్థాయిలో ఒక టీం వేసి ఇన్స్పెక్షన్ చేసి రెండు రోజులలో తమకు నివేదిక అందజేయాలని వ్యవసాయ అధికారులకు సూచించారు. రైతు సేవా కేంద్రాల ద్వారా రైతులకు యూరియా సక్రమంగా పంపిణీ చేసేలా చర్యలు చేపట్టాలని ఎక్కడ కూడా యూరియా సమస్య తలెత్తకూడదని అధికారులకు సూచించారు. సమావేశంలో వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఇళ్ల నిర్మాణాలు వేగవంతం చేయాలి.

### రీ సర్వే కార్యక్రమాన్ని వేగవంతం చేయాలి.

### జిల్లాలో పారిశుధ్య కార్యక్రమాలు వేగవంతం చేయాలి. -జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా.




**ఆంధ్ర ప్రగతి నంద్యాల, ఆగస్టు 21:**
హౌసింగ్ పథకం కింద జిల్లాలో చేపడుతున్న ఇళ్ల నిర్మాణాలను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా సంబంధిత అధికారులను ఆదేశించారు. గురువారం ఏపీ సచివాలయంలోని సిఎస్ కాన్ఫరెన్స్ హాల్ నుంచి ఎంఐ ట్యాంకులు మరియు గ్రౌండ్ వాటర్, స్వామిత్వ కార్యక్రమం, స్వచ్ఛ ఆంధ్ర అవార్డులపై సూచనలు, జిల్లా జువెనైల్ జస్టిస్ కమిటీల ఏర్పాటు మరియు అమలు, తదితర అంశాలపై రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ అన్ని జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. నంద్యాల కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి వీడియో కాన్ఫరెన్స్ కు జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా, జాయింట్ కలెక్టర్ సి. విష్ణు చరణ్, వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా మాట్లాడుతూ... హౌసింగ్ ఇళ్ల నిర్మాణాలు మరింత వేగవంతంగా పూర్తి చేసేందుకు అధికారులు క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ చేసి రోజురోజుకు పురోగతి కనిపించే విధంగా చర్యలు చేపట్టాలనిపేదల సొంతింటి కలను సాకారం చేసేందుకు సంబంధిత హౌసింగ్ అధికారులు చిత్తశుద్ధితో పనిచేయాలన్నారు. పేదల ఇళ్ల నిర్మాణాన్ని ప్రతి ఒక్కరూ సీరియస్‌గా తీసుకుని లేఅవుట్ వారీగా ఇచ్చిన లక్ష్యాలను అధిగమించాలని అధికారులను ఆదేశించారు.
హౌసింగ్ ఇళ్ల నిర్మాణాలకు ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తుందనే విషయాన్ని ప్రతి ఒక్కరు దృష్టిలో పెట్టుకోని పనిచేయాలన్నారు. గృహ నిర్మాణాలకు సంబంధించి ఇంజనీరింగ్ అసిస్టెంట్లతో సమావేశాలు ఏర్పాటు చేసి ఆశించిన పురోగతి చూపాలన్నారు. జిల్లాలో సర్వే టీం సమన్వయంతో పనిచేసి గ్రౌండ్ ట్రూతింగ్, గ్రౌండ్ వ్యాలిడేషన్ ప్రభుత్వ నియమ నిబంధనల ప్రకారం పూర్తి చేయాలన్నారు. ముఖ్యంగా గ్రౌండు ట్రూతింగ్, గ్రౌండ్ వ్యాలిడేషన్ కు సంబంధించిన సర్వేను జాగ్రత్తగా చేయాలన్నారు. ప్రభుత్వం ఆధునిక పరిజ్ఞానంతో సర్వే పనులను అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపడుతోందని అధికారులు, సిబ్బంది సమన్వయంతో భూ రికార్డుల స్వచ్ఛీకరణ త్వరితగతిన పూర్తి చేయాలన్నారు.
రీసర్వే సందర్భంగా క్షేత్రస్థాయిలో ఎదురయ్యే సాంకేతిక సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించుకుని ముందుకు వెళ్లాలన్నారు.



ప్రస్తుత వర్షాకాలంలో నీటిని వృధా చేయకుండా మైనర్ ఇరిగేషన్ ట్యాంకులన్నీ పూర్తి చేసేందుకు నీతిపారుదల శాఖ అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. భూమి పైన పడిన ప్రతి వర్షపు చుక్క వృధా కాకుండా భూమిలో ఇంకేటట్లు నీటి సంరక్షణ పనులు చేపట్టి గ్రౌండ్ వాటర్ పెరిగేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లా విజన్ యాక్షన్ ప్లాన్ లో భాగంగా ఆర్టిజిఎస్ లెన్స్ ఏ ఏ పారామీటర్ ఎంత వచ్చింది తదితర వివరాలు ఎప్పటికప్పుడు అప్లోడ్ చేయాలన్నారు.
స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాలలో భాగంగా పట్టణంలోని డ్రైనేజీ కాలువలను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచి డ్రైనేజీ నీరు రోడ్లపైకి రాకుండా చూడాలన్నారు. ప్రస్తుత వర్షాకాలంలో అంటువ్యాధులు ప్రబలకుండా పారిశుధ్య కార్యక్రమాలు వేగవంతం చేయాలన్నారు.

# మంత్రిని మర్యాద పూర్వకంగా కలిసిన

### ఆంధ్ర ప్రదేశ్ బేడా బుడగజంగాల రాష్ట్ర అధికార ప్రతినిధి తాటికొండ బుగ్గరాముడు.





**ఆంధ్ర ప్రగతి విజయవాడ ఆగస్టు 21:**
గురువారం నాడు విజయవాడ సెక్రటేరియట్ నందు ఆంధ్రప్రదేశ్ బేడ బుడగ జంగం సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో మంత్రి వైద్య, ఆరోగ్యశాఖ మంత్రి సత్య కుమార్ అన్నమరియు న్యాయశాఖ, మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి.ఫరూక్ ని కలవడం జరిగింది. ఆఫీస్ రిజిస్టర్ జనరల్ ఆఫ్ ఇండియా నందు మా ఫైల్ తొందరగా న్యాయం జరిగే విధంగా చూడండి అని చెప్పాగా తగిన న్యాయం చేస్తానని గౌరవ ముఖ్య మంత్రివర్యులు చంద్రబాబునాయుడు ని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ అన్న ని ఇద్దరినీ కలిసి మిమ్మల్ని కేంద్రానికి తీసుకువెళ్తానని చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు తాటికొండ నారాయణ, ఉపాధ్యక్షుడు తాటికొండ కొండన్న,సంక్షేమ సంఘం సీనియర్ నాయకులు ఎడవల్లి రమణయ్య, సోషల్ మీడియా అధ్యక్షుడు సిరిగిరి శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# గణేష్ ఉత్సవాలను శాంతియూతంగా నిర్వహించుకోవాలి.

### సీఐ దస్తగిరి బాబు.



**ఆంధ్ర ప్రగతి శిరివెళ్ళ ఆగస్టు 21:** స్థానిక మండల పరిధిలో–గణేష్ ఉత్సావాల సందర్బంగా శిరివెళ్ళ పోలీస్ స్టేషన్ లో సీఐ దస్తగిరి బాబు ఆధ్వర్యంలో ఇరు మతాల పెద్దలకు , గణేష్ ఉత్సవ కమిటీ మెంబర్లతో పీస్ కమిటీ సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా పోలీసు శాఖ , విద్యుత్తు శాఖ , పారిష్యుద్ద శాఖ తరపున పలు సూచనలు చేశారు. పండుగాను శాంతియూతంగా నిర్వహించుకోవాలని సీఐ దస్తగిరి బాబు పేర్కొన్నారు. అనవసర ఖర్చులు మాని పేదలకు సాయం చేయాలనీ కోరారు.

# మైనారిటీ దివ్యాంగ విద్యార్థికి చేయూత.

### ఉన్నత విద్యాభ్యాసం కోసం వక్ఫ్ బోర్డు ద్వారా లాప్ టాప్ అందజేసిన మంత్రి ఫరూక్.



**ఆంధ్ర ప్రగతి అమరావతి ఆగస్టు 21:** పాఠశాలకు వెళ్లి తరగతిగదిలో కూర్చుని, ఉపాధ్యాయులు చెప్పే పాఠాలను విని ఉన్నత విద్యావంతునిగా ఎదగాలన్న ఆశ ఉన్నప్పటికీ.. అంగ వైకల్యం కారణంగా పాఠశాలకు వెళ్లలేని పరిస్థితితో ఉన్న ఓ ముస్లిం మైనారిటీ దివ్యాంగ విద్యార్థికి రాష్ట్ర న్యాయ మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ బాసటగా నిలిచి చేయూతను అందించారు.
అంగవైకల్యం ఉన్నా ఉన్నత చదువులు చదువుకోవాలన్న తపన కలిగిన నెల్లూరుకు చెందిన షేక్ మొహమ్మద్ సుహైల్ కు డెల్ ల్యాప్‌టాప్‌ను గురువారం వెలగపూడి సచివాలయంలోని తన పేషీ కార్యాలయంలో మంత్రి ఫరూక్ అందించారు. షేక్ సుహైల్ పదో తరగతి పాస్ కావడం జరిగింది. శారీరకంగా రెగ్యులర్ స్కూల్‌కు వెళ్లే స్థితిలో లేనందున ఆన్‌లైన్‌లో ఉన్నత విద్యను అభ్యసించాలనుకున్న సుహైల్ కు వక్ఫ్ బోర్డు ద్వారా ల్యాప్‌టాప్ ను మంత్రి ఫరూక్ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మంత్రి ఫరూక్ మాట్లాడుతూ ఆత్మస్థైర్యంతో, చదువు పట్ల ఉన్న ఆసక్తి, తపనతో సుహైల్ ముందుకు సాగుతుండడం దివ్యాంగ విద్యార్థులందరికీ ఆదర్శప్రాయంగా నిలుస్తున్నారని అభినందించారు. వక్ఫ్ బోర్డు ద్వారా అందించిన లాప్ టాప్ ద్వారా ఉన్నత చదువులను ఇంట్లో నుంచే ఆన్ లైన్ ద్వారా అభ్యసించడానికి వీలవుతుందని అన్నారు. భవిష్యత్తులో కూడా సుహైల్ కు అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందించడానికి మైనారిటీ సంక్షేమ శాఖ ద్వారా చేయూతను అందిస్తామని మంత్రి ఫరూక్ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వక్ఫ్ బోర్డు చైర్మన్ అబ్దుల్ అజీజ్, వక్ఫ్ బోర్డు సభ్యురాలు డాక్టర్ ఆఫియా,సీఈఓ మహమ్మద్ అలీ, మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ ఎండి యాకుబ్ బాషా తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ జి టి ఆర్ యం విద్యార్థులకునగదు బహుమతి పంపిణీ.

### శ్రీ జి టి ఆర్ యమ్ ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ శ్రీనివాసులు

**ఆంధ్ర ప్రగతి శిరివెళ్ల ఆగస్ట్ 21:**
మండల పరిధిలోని స్థానిక శ్రీ జి టి ఆర్ యం ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులకు హెచ్ఐవి ఎయిడ్స్ పై నంద్యాల జిల్లా స్థాయిలో జరిగిన క్విజ్ కాంపిటిషన్ లో యర్రగుంట్ల శ్రీ గంగుల తిమ్మారెడ్డి మెమోరి యల్ గవర్నమెంట్ జూనియర్ కళాశాల విద్యార్థులు అయిన పి. నాగసురేంద్ర, ఫస్ట్ బైపిసి, మరియు, ఎస్. మహమ్మద్ ఉస్మాన్, ఫస్ట్ యం పీ సీ విద్యార్థు లు పాల్గొని జిల్లా స్థాయిలో రెండవ బహుమతిని సాధించి విజేతలుగా నిలిచా రు. ఈ




బహుమతి సాధించి నందుకు జిల్లా అధికారులు లెప్రసి ఎయిడ్స్ %ఉ% టి బీ అధికారిణి డాక్టర్ సరదా బాయి మరియు క్లస్టర్ ప్రోగ్రాం మేనేజర్ అలీ హైదర్, శ్రీ జి టి ఆర్ యం కళాశాల ఇద్దరి విద్యా ర్థులకు కలిపి రూ.4000లు బహుమతిని అందజేశారు. ఈ జిల్లా స్థాయిలో జరిగిన పోటీలలో మన నంద్యాల జిల్లా ఇంటర్మీడి యట్ కళాశాలల నుండి 10 టీములు పాల్గొన్నారు. మా కళాశాల విద్యార్థులు ఈ బహుమతి సాధించినందుకు ప్రిన్సిపాల్ శ్రీనివాసులు,రెడ్ రిబ్బన్ క్లబ్ కో ఆర్డినేటర్ బాల చింతలయ్య, టీచింగ్ స్టాఫ్, నాన్ టీచింగ్ స్టాఫ్ మరియు విద్యార్థినీ విద్యార్థులు అభినందనలు తెలియజేశారు.

# సంచార జాతులు దేశభక్తులకు స్ఫూర్తి

...సంచార,అర్ధసంచార,గిరిజనుల స్థితిగతులపై ఆరా. -..అర్.ఎస్.గాజుల పల్లె చెంచుగూడెం సందర్శన.
...ఇంటింటికి వెళ్లి సమస్యలు అడిగితెలుసుకున్న నంద్యాల బిజెపి జిల్లా అధ్యక్షులు అభిరుచి మధు.
...విజయవాడలో జరిగే స్ఫూర్తి కార్యక్రమానికి వేలాదిగా తరలిరండి.









**ఆంధ్ర ప్రగతి నంద్యాల ఆగస్ట్ 21:**
దేశ్యాప్తంగా పచ్చని కొండల్లో ప్రభుత్వాలపై ఆధారపడకుండా సంచార,అర్ధసంచార,గిరిజనులు జీవనం సాగించేవారు.కొన్ని ప్రభుత్వాల మాటలు విని కొండ ప్రాంతాలను వదిలి ప్రభుత్వం అందించిన చిన్న ఇళ్లలో సరైన జీవనాధారం లేకుండా దుర్భర పరిస్థితుల్లో...జీవనం సాగిస్తూ వసతులు,జీవనాధారం, విద్య కు దూరమైన వారి పరిస్థితులు ప్రధాని నరేంద్ర మోదీ వారి పరిస్థితులు తెలుసుకొని చలించిపోయారు.భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో దేశంలోని అన్ని గిరిజనులు నివసిస్తున్న ప్రాంతాలకు స్వయంగా వెళ్ళి పరిశీలించాలని ఆదేశాలు ఇచ్చారు.రాష్ట్రంలో అన్ని ప్రాంతాల్లో బిజెపి నాయకులు ఆయా ప్రాంతాల్లో వెళ్లి వారితో మాట్లాడి సమస్యలు అడిగి తెలుసుకున్నారు.ఈ నేపథ్యంలోనే నంద్యాల జిల్లాలో అర్.ఎస్.గాజులపల్లె చెంచుగూడెం ను నంద్యాల జిల్లా బిజెపి అధ్యక్షులు అభిరుచి మధు సందర్శించారు.ఈ సందర్భంగా ఆ ప్రాంతంలో నివసిస్తున్న ప్రతి ఇంటికి వెళ్ళి అందరితో వసతులు,సౌకర్యాలు,జీవన విధానం,ఆర్థిక సమస్యలు,విద్యా,వైద్యం పై అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా అభిరుచి మాట్లాడుతూ సంచార జాతులు దేశ భక్తులకు స్ఫూర్తి దాయకం అన్నారు.భారతీయ జనతా పార్టీ ఆదేశాల మేరకు విజయవాడ లో ఈ నెల 30 న ది వెన్యూ ఫంక్షన్ హాల్ లో సంచార,అర్ధ సంచార,గిరిజనుల విముక్త జాతుల విముక్తి దినోత్సవ సందర్భంగా స్ఫూర్తి అనే కార్యక్రమం లక్షల మందితో ఏర్పాటు చేసే కార్యక్రమానికి వీరిని ఆహ్వానిస్తూ వారి స్థితి గతులను తెలుసుకునేందుకు గ్రామాన్ని సందర్శించనున్నారు.గతంలో వీరందరు కొండ ప్రాంతాల్లో నివసిస్తూ కొండల్లో దొరికే పలసహాయులు విక్రయించి జీవనం సాగించేవారన్నారు.కొన్ని ప్రభుత్వాలు కొండల్లో నివసిస్తున్న వారికి జీవనోపాధి,స్థలం,ఇల్లు ఇస్తామని మాయమాటలు చెప్పి ఇల్లు మాత్రమే ఇచ్చి చేతులు దులుపుకున్నారని ఆరోపించారు.ప్రభుత్వంపై నమ్మకంతో వచ్చినవారికి చిన్న ఇల్లు ఇచ్చారని ,ఆ ఇంటిలోనే కుటుంబం జీవనం సాగిస్తున్నారని అన్నారు.అయిదు జిల్లాల గిరిజన నాయకులు ఈరన్న తమవారి జీవనవిధానం దుర్భరంగా ఉందని చెప్పడం మనసు కలిచివేసిందన్నారు.దేశ ప్రధాని నరేంద్ర మోదీ హయంలోనే దేశంలో మొదటి మహిళ ద్రౌపది ముర్మ ను రాష్ట్రపతి చేసి ఎంతో ప్రాధాన్యత కల్పించారన్నారు.ఈ నేపథ్యంలోనే అన్ని ప్రాంతాల్లో నివసిస్తున్న వారి జీవన శైలి పై వారు నివసించే ప్రాంతాల్లో కి వెళ్ళి పరిశీలించాలని చెప్పిన మొట్ట మొదటి ప్రభుత్వం బిజెపి ప్రభుత్వమే అన్నారు.రాజకీయ నాయకులు అధికారం వచ్చినా తర్వాత వీరిని పట్టించుకునే నాథుడే లేరన్నారు.సంచార,అర్ధ సంచార,గిరిజనులు మట్టిలో మాణిక్యాలని పేర్కొన్నారు.చరిత్రలో వెలిగే దీపాలుగా అభివర్ణించారు.దేశ వ్యాప్తంగా నలుమూలలు తిరుగుతూ కళలు అంతరించిపోకుండా ,ఆచారాలకు రూపం ఇస్తూ సనాతన ధర్మానికి వాదులుగా నేటికి పనిచేయడం గొప్పవిషయం అన్నారు.పరాయి పాలన విముక్తి కోసం,స్వతంత్ర పోరాట యోధుల పోరాట పటిమను నలుమూలలకు ప్రచారం చేసిన ఘనత వీరికే దక్కుతుందన్నారు.బ్రిటీష్ పాలనలో వీరిని జైళ్ల పాలు చేసి,దోపిడీదారులుగా,దొంగలుగా చిత్రీకరించారన్నారు.భారతీయ సంస్కృతికి సాక్ష్యాలుగా తోలుబొమ్మలాటలు, బుర్రకథలు, గంగిరెద్దుల ఆటపాటలు,డప్పు వాయిద్యాలు ఎన్నో కళల్లో రాణిస్తూ వస్తున్నారన్నారు.సంచారమైన కళలను స్థిరంగా పెట్టుకొని నిరుద్యోగం అయినా సంసృతి,సంప్రదాయాలు మరచిపోలేదన్నారు.స్త్రీ నివాసం,విద్యా అవకాశాలు,కళలకు గుర్తింపు,వారసత్వం గౌరవించాలని ఎన్నో కలలు కన్నా వారి కళలను కొన్ని ప్రభుత్వాలు నీరు గార్చారన్నారు.ప్రధాని అటల్ బిహారీ వాజపేయి ప్రభుత్వంలో సంచార జాతుల జనాభా లెక్కలు మొదలుపెట్టారన్నారు.ప్రస్తుతం ప్రధాని మోదీ వారికోసం సీడ్ పథకం,డి. ఎన్.టి.పథకం ఏర్పాటు,పద్మ అవార్డులు ఇచ్చి సంక్షేమం వైపు దృష్టిపెట్టారన్నారు.వారి సంచార సమాజం కోసం బిజెపి రాష్ట్ర అధ్యక్షులు పి.వి. ఎన్.మాధవ్ చేపట్టిన స్ఫూర్తి కార్యక్రమం కు విచ్చేస్తున్న వారి కి రవాణా,బోజన,వసతి ఏర్పాటు చేస్తున్నామని పేర్కొన్నారు.దేశవ్యాప్తంగా ప్రజా సమస్యలు ఉంటే ప్రజలు ప్రభుత్వం వద్దకు వెళ్లేవారని,బిజెపి ప్రభుత్వంలో ప్రజల వద్దకే వెళ్ళి ప్రజాసమస్యలు తెలుసుకోవడం బిజెపి పార్టీకి దక్కిందన్నారు.పదవి ముఖ్యం కాదు ప్రజా సమస్యలు ముఖ్యమని ప్రజలందరిలో స్ఫూర్తిని కలిగిస్తోందన్నారు.

## శ్రీశైల శిఖరం, దోర్నాల అటవీశాఖ చెక్ పోస్టు దగ్గర అక్రమ వసూళ్లకు పాల్పడుతున్నారు.

### శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖరరెడ్డి.



**ఆంధ్ర ప్రగతి శ్రీశైలం ఆగస్టు 21:**
శ్రీశైలం అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలో ఉన్న శ్రీశైల శిఖరం, ప్రకాశం జిల్లా దోర్నాల అటవీ చెక్ పోస్ట దగ్గర అటవీ సిబ్బంది అవినీతికి పాల్పడుతున్నారని శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖరరెడ్డి విలేకరుల సమావేశంలో మండిపడ్డారు. శ్రీశైల శిఖరం, దోర్నాల అటవీ చెక్ పోస్టు వద్ద రాత్రి 9గంటల తర్వాత వచ్చే వాహనదారుల నుంచి రూ.2వేల వరకు తీసుకుంటున్నార అటవీ సిబ్బందిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. మంగళవారం రాత్రి ఎమ్మెల్యే అయిన నా వాహనాన్నీ ఆపేశారని, వారి వాహనాన్ని నా వాహనం ముందుపెట్టి నన్ను అడ్డుకున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇది ఎంతవరకు సమంజసం? అని ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖరరెడ్డి అటవీ అధికారులు ప్రశ్నించారు. రాత్రి 9 తర్వాత వాహనాలపై నిషేధం ఉంటే ఘాట్రోడ్డులో అన్ని వాహనాలు ఎలా ఉన్నాయి? బ్రీత్ ఎనలైజర్లు పట్టుకుని భారీ ఎత్తున అపరాధ రుసుము అటవీ సిబ్బంది వసూలు చేస్తున్నారని, . శ్రీశైలం పరిసరాల్లోని అటవీభూముల్లో పలు ఆక్రమణలున్నాయనీ, అటవీశాఖ అధికారులకు అవి కనిపించట్లేదా అని, దీంతో పాటు అటవీప్రాంతం పేరు చెప్పి ప్రతి అభివృద్ధి పనికీ అడ్డం తగులుతున్నారని, సున్నిపెంట, శ్రీశైలం నియోజకవర్గంలో ఒక్క రోడ్డుకూ అనుమతులు ఇవ్వట్లేదని, .అందుకే వారి వాహనంలో వారిని తీసుకెల్లి శ్రీశైలంలో నేను చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలు చూపించానని ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖరరెడ్డి వివరించారు. వారిని గట్టిన ప్రశ్నించిన విషయం వాస్తవమే. అధికారులను ప్రశ్నించాను గానీ వారు దళితులా? గిరిజ నులా? అన్న విషయం నాకెలా తెలుస్తుంది? కొందరు అటవీశాఖాధికారులు, వైసీపీ అనుకూల గిరిజన సంఘాలు వాస్తవాలు తెలుసుకోకుండా నాపై దుష్ప్రచారం చేస్తున్నారని ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖరరెడ్డి విలేకరుల వివరించారు.

## కానిస్టేబుల్ చంద్రశేఖర్ కు ఎస్పీ అభినందన.



**ఆంధ్ర ప్రగతి మహానంది ఆగస్టు 21:** మహానంది పోలీస్ స్టేషన్లో కానిస్టేబుల్ గా విధులు నిర్వహిస్తున్న చంద్రశేఖర్ ను జిల్లా ఎస్పీ కార్యాలయంలో ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా గురువారం అభినందించి ప్రశంసా పత్రం అందజేశారు. ఇటీవల మహానంది పుణ్యక్షేత్రానికి దైవదర్శనార్థం కర్ణాటక రాష్ట్రానికి చెందిన భక్తులు కారులో వచ్చారు. చిన్నారిని లోపలే ఉంచి ఆదమరుపులో దైవ దర్శనార్థమై వెళ్లాగా, చిన్నారికి ఊపిరి ఆడక ఏడుస్తూ ఉండడాన్ని కానిస్టేబుల్ చంద్రశేఖర్ గమనించి,ఎస్సై కు సమాచారం చేరవేసి వెంటనే కారు అద్దాలను పగలగొట్టి చిన్నారిని చాకచక్యంగా ప్రాణాలు కాపాడారు. ఈ సందర్భంగా జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లా ఎస్పీ అభినందించారు. ఎస్పీతోపాటు అడిషనల్ ఎస్పీ యుగంధర్ బాబు, మహానంది ఎస్సై రామ్మోహన్ రెడ్డిలు అభినందనలు తెలిపారు. విధి నిర్వహణలో ఎంతో సమయస్ఫూర్తితో చిన్నారి ప్రాణాలు కాపాడడం అభినందనీయం అని ఎస్పీ అన్నారు. ఇదేవిధంగా మరింత ఉత్సాహంతో విధులు నిర్వర్తిస్తూ, పోలీస్ శాఖకు మంచి కీర్తిని తీసుకురావాలన్నారు.

## చెట్లు లేకపోతే మనిషి భూమిపై మనిషికి మనుగడలేదు.

### సామాజిక కార్యకర్త డోన్ పి.మహమ్మద్ రఫి.

**ఆంధ్ర ప్రగతి డోన్ ఆగస్టు 21:**
మనిషికి ప్రాణవాయువు అయిన ఆక్సిజన్ విడుదల చేస్తూ ఆరోగ్యాన్ని అందించడంలో చెట్లు కీలకమైనవి. కాబట్టి చెట్టు లేకపోతే మనిషి భూమిపై జీవించలేడు. చెట్లు అవస్యకత గురించి ప్రజల్లో విశృత అవగాహన కల్పించి మొక్కలు నాటి వాతావరణ కాలుష్యాన్ని నివారించే కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని,అలాగే మహావృక్షాలను కాపాడుకోవలసిన భాద్యత ప్రతి ఒక్కరిదని సామాజిక కార్యకర్త డోన్ పి.మహమ్మద్ రఫి పేర్కొన్నారు. భూమి బ్రతకాలంటే లక్షన్నర కోట్ల మొక్కలు నాటి మహా వృక్షాలుగా చేయాలని శాస్త్రవేత్తలు హెచ్చరిస్తున్న నేపథ్యంలో మన దేశంలోను, రాష్ట్రంలోను, జిల్లాల్లోను,మండలాల్లోను, గ్రామాల్లోను చెట్లు లేకపోతే భూమి పై కాలుష్యం పెను ప్రమాదంగా మారుతుందని గాలిలో కార్బన్డయాక్సైడ్ పెరుగుతూ ప్రజల ఆరోగ్యాలకు హానికరమని నిపుణులు తెలియజేస్తున్నారని సామాజిక కార్యకర్త డోన్ పి.మహమ్మద్ రఫి తెలిపారు. కావున దేశంలో అన్ని మెయిన్ రోడ్లు నందు అవకాశం ఉన్నచోట్ల రోడ్డు ఇరుపక్కల చెట్లను నాటే ఏర్పాటు చెయ్యాలని అన్ని వీధులలో ఇంటి దగ్గర చెట్టు వేసుకునే అవకాశం ఉన్న ప్రతి ఒక్కరికి ఒక మొక్క ఇచ్చి చెట్లను



పి. మహమ్మద్ రఫి,సామాజిక కార్యకర్త ,డోన్

పెంచే విధంగా అవగాహన కల్పించి వాతావరణ కాలుష్యాన్ని నివారించె విధంగా చేయించాలని సామాజిక కార్యకర్త డోన్ పి.మహమ్మద్ రఫి వేడుకుంటున్నాను.మన దేశంలో అనేక నగరాలు కాలుష్య కోరలో చిక్కుకున్నాయి. ఇప్పటికే శాస్త్రవేత్తలు గ్లోబల్ వార్నింగ్ ఇస్తున్నారు.చెట్లు లేకపోతే మానవ మనగడకు ప్రమాదమని శాస్త్రవేత్తలు హెచ్చరిస్తున్నారు. చెట్లు లేకపోతే మనిషి జీవించలేడు అంతేకాకుండా మహా వృక్షాలు ప్రకృతి పర్యావరణ సమతను కాపాడుతాయి. ప్రకృతి వైపరీత్యాలు పెరుగుతున్నాయి అంటే భూమిపై ఉన్న చెట్లు తొలగించి అడవులను నాశనం చేయడమే ప్రధాన కారణమని శాస్త్రవేత్తలు తెలియజేస్తున్నారని సామాజిక కార్యకర్త డోన్ పి.మహమ్మద్ రఫి తెలిపారు. కావున మనదేశంలోని ప్రజల భాగస్వామ్యంతో చెట్లు నాటే కార్యక్రమం చేయించాలి.చెట్ల యొక్క ఆవశ్యకతను వాతావరణ కాలుష్యం గురించి ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించి లక్షన్నర కోట్ల మొక్కలు నాటే కార్యక్రమాన్ని ఏర్పాటు చెయ్యాలని వేడుకుంటున్నాను. అలాగే నిప్పుల కొలిమిగా మారుతున్న ఈ భూమిని కొన్ని సందర్భాల్లో అభివృద్ధి పేరుతో పర్యావరణానికి హాని కలిగిస్తు న్నారని కలిగించకుండా చూడాలని వేడుకుంటున్నాను. కావున మనిషికి ప్రాణవాయువైన ఆక్సిజన్ విడుదల చేస్తూ ఆరోగ్యాన్ని అందిస్తున్నటువంటి చెట్లు కీలకమైనవి. కాబట్టి మనిషి ఆరోగ్యంగా ఉండాలంటే ప్రజల భాగస్వామ్యంతో చెట్లు పెంచె ప్రణాళికను ఏర్పాటు చేయాలని సామాజిక కార్యకర్త డోన్ పి.మహమ్మద్ రఫి వేడుకుంటున్నాను.

## మాస్టర్ పబ్లిక్ స్కూల్లో జ్ఞాన నేత్ర అందుల స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో సంగీత విభావరి.




**ఆంధ్ర ప్రగతి నంద్యాల ఆగస్టు 21:** నెల్లూరు జిల్లా గూడూరుకు చెందిన జ్ఞాననేత్ర అంధుల స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో నంద్యాల పట్టణం నడిగడ్డలోని మాస్టర్ పబ్లిక్ స్కూల్లో సంగీత విభావరి ఘనంగా నిర్వహించడం జరిగిందని స్కూల్ కరస్పాండెంట్ హాలిమ తెలిపారు. ఈ కార్యక్రమంలో సంస్థ చైర్మన్ శ్రీనివాస్ కళాకారులు జయలక్ష్మి కిరణ్ వాసు తమ అద్భుత గాత్రముతో సంగీతముతో అందరినీ అలరించారు. ఈ సందర్భంగా కళాకారులను అందర్నీ స్కూలు మేనేజ్మెంట్ ఉపాధ్యాయులు ఘనంగా సన్మానించారు.స్కూల్ కరెస్పాండెంట్ హాలీమా, డైరెక్టర్ దస్తగిరి మాట్లాడుతూ.. అందత్వం అనేది శారీరక లోపమే తప్ప ప్రతిభకు అడ్డు కాదని వీళ్ళు సమాజానికి నేర్పించారని చిన్నచిన్న లోపాలతో భవిష్యత్తుని నాశనం చేసుకుంటున్న ఎంతోమంది విద్యార్థిని విద్యార్థులు వీరి ద్వారా స్ఫూర్తి పొందాలని తెలిపారు.

# ఆటో డ్రైవర్లకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేసి ప్రభుత్వం ఆర్థికంగా ఆదుకోవాలి.





**ఆంధ్ర ప్రగతి నంద్యాల ఆగస్టు 21:** జిల్లాలో ఉన్న ఆటో డ్రైవర్లకు ఆటో స్టాండ్లు ఏర్పాటు చేయాలని పోలీసు అధికారుల దాడులు నరకాలని నేరస్తులుగా చిత్రీకరించే జీవో నెంబర్ 21 రద్దు చేయాలని శ్రీ శక్తి పథకం వచ్చిన తర్వాత డ్రైవర్ల జీవితాలు చాలా అగమ్యాగోచరంగా ఉన్నాయి వారిని ఆదుకున్నందుకు వాహన మిత్ర పథకం ద్వారా 25 వేల రూపాయలు ఇవ్వాలని రాబోయే కాలంలో రాష్ట్ర ప్రభుత్వం ఆటో డ్రైవర్ల సంక్షేమం దృష్టిలో పెట్టుకుని సంక్షేమ బోర్డుని ఏర్పాటు చేయకుంటే అవసరమైతే చలో విజయవాడ కైనా ఆటో డ్రైవర్లు సిద్ధపడాల్సి వస్తుందని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఏ నాగరాజు ఏపీ ఆటో వర్కర్స్ అండ్ ట్రాలీ డ్రైవర్ యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ప్రభాకర్ తెలిపారు స్థానిక సీఐటీయూ కార్యాలయంలో ఆటో వర్కర్స్ యూనియన్ జిల్లా జనరల్ బాడీ సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి జిల్లా అధ్యక్షులు రమేష్ బాబు అధ్యక్షత వహించగా ఈ సమావేశంలో ఆటో వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి లక్ష్మణ్ తో పాటు ఆటో యూనియన్ నాయకులు చైన్ సింగ్, నాగరాజు, ఓబులేసు, నాగేంద్ర, సురేష్,గంగయ్య,బాలు, స్వామన్న లతోపాటు 200 మంది డ్రైవర్లు పాల్గొనడం జరిగింది. అనంతరం సి ఐ టి యు జిల్లా ప్రధాన కార్యదర్శి నాగరాజు, ఆటోవర్కర్స్ యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు కే. ప్రభాకర్,జిల్లా ప్రధాన కార్యదర్శి లక్ష్మణ్ లు మాట్లాడుతూ రాష్ట్రంలో ఉన్నత చదువులు చదువుకున్న యువత ఉద్యోగాలు లేని నిరుద్యోగులు అనేక మంది వ్యవసాయం లాభసాటి లేక ప్రైవేట్ ఫైనాన్సర్స్ వద్ద అప్పులు, బ్యాంకుల్లో లోన్లు తీసుకొని ఆటోలు కొనుగోలు చేసి ప్రతినెల ఇ.ఎం.ఐలు చెల్లిస్తూ, పిల్లల్ని చదివించుకుంటూ, కుటుంబాలను పోషించుకుంటూ జిల్లాలో సుమారు ప్రత్యక్షంగా, పరోక్షంగా 30 వేల కుటుంబాలు స్వయం ఉపాధి పొందుతున్నారు. ఆగస్టు 15 నుండి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పిందని ఆటో డ్రైవర్లకు బాడుగలు తగ్గినాయని, కాబట్టి ఆటో కార్మికుల ఉపాధి దెబ్బతింటుంది. ఆటో కార్మికులమైన మేము మహిళల ఉచిత బస్సు పథకానికి వ్యతిరేకం కాదు. మాకు బాడుగలు తగ్గుతాయి కాబట్టి రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మేరకు డ్రైవింగ్ లైసెన్స్ ఉన్న ప్రతి ఆటో కార్మికుడికి వాహన మిత్ర పథకం కింద సంవత్సరానికి 25,000 ఇచ్చి ఆదుకోవాలని కోరుచున్నాము. ఇప్పటికే పెరిగిన పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలతో ఇబ్బందులు పడుతున్నాము. అలాగే పెట్రోల్, డీజిల్, గ్యాస్పై విధించిన వ్యాట్ తగ్గించాలి. 2019లో గత ప్రభుత్వం తీసుకువచ్చిన జీవో నెంబర్ 21 రద్దు చేయాలి. అన్ని రకాల ఫీజులు పెనాల్టీలు తగ్గించాలి. ఇన్సూరెన్స్ ప్రీమియం తగ్గించాలి. వాహన కొనుగోలుకి బ్యాంకుల ద్వారా నాలుగు లక్షల రూపాయలు సబ్సిడీతో కూడిన వడ్డీ లేని రుణాలు మంజూరు చేయాలి. పట్టణ, మండల కేంద్రాలలో ప్రయాణికులకు అవసరమైనచోట పార్కింగ్ స్థలాలు కేటాయించాలి. ఓలా, ఓబర్ కంపెనీలు నడుపుతున్న యాప్ రద్దుచేసి రాష్ట్ర ప్రభుత్వమే యాప్ నిర్వహించాలి. వాహన ఫిట్నెస్ ఏ.టి.ఎస్ ఆటోమేటిక్ ట్రాక్లు ప్రైవేటు వారికి ఇవ్వడం రద్దు చేయాలి. వాహన ఫిట్నెస్ ను ప్రభుత్వమే నిర్వహించాలి. కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన భారతీయ న్యాయ సంహితలో డ్రైవర్లకు భారీ పెనాల్టీలు, జైలు శిక్షలు విధించే బి.ఎన్. ఎస్లోని 106(1) %ఁ% (2) సెక్షన్లు రద్దు చేసేవిధంగా పార్లమెంట్లో మన ఎంపీలు డిమాండ్ చేయాలి. ఆటో కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. జిల్లాలో 30 వేలకు పైగా ఆటోలు ఉన్నాయని, ఈ ఆటో డ్రైవర్ల మీద ఆధారపడిన కుటుంబాలు దాదాపుగా లక్ష మందికి పైగా ఆధారపడి జీవిస్తూ ఉంటారు. ఇటువంటి వాళ్ళ జీవితం ప్రభుత్వం మరింత దిగజార్చే స్థాయికి తీసుకువస్తుంది. మహిళలకు ఉచిత బస్సు పథకం మంచిదే ఆహ్వానిస్తున్నాము. అయితే ప్రయాణికుల పైన ఆధారపడిన ఆటో డ్రైవర్ల పరిస్థితి ఏంటి? ఇప్పటికే ఆటో డ్రైవర్ల పైన పోలీసుల, ఆర్టీవో అధికారుల దాడులు విపరీతంగా పెరిగిపోయి చలానాలు, జరిమానాలు వేళల్లో వేయడం ద్వారా కట్టుకోలేక ఇబ్బందులు పడుతున్నారు. ఇవి చాలదు అన్నట్లు ఇప్పుడు ఈ పథకం అమలు అయితే ఆటోలను అమ్ముకోవాల్సిన పరిస్థితి ప్రభుత్వమే తీసుకువస్తుంది. కాబట్టి ఆటో డ్రైవర్లను ఆదుకునేందుకు గతంలో వాహన మిత్ర పథకం ద్వారా 10వేలు ఇచ్చి ప్రభుత్వం ఎంతోకొంత లబ్ధి చేకూర్చేది అది పూర్తిగా ఈ కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత ఎత్తివేయడం జరిగింది. కాబట్టి మళ్లీ ఆ పథకాన్ని పునరుద్ధరించేలా ఆటో ఉన్న డ్రైవర్ కు కనీసం 25000 సంవత్సరానికి ఇచ్చి ఆదుకుంటే ఆటో డ్రైవర్ల కుటుంబాలు కొంత అప్పుల పాలు కాకుండా EMI లు కట్టుకుని సాఫీగా సాగే అవకాశం ఉందని అన్నారు.

# ఇండియా కూటమి తీరు దారుణం

## మండిపడ్డ కేంద్రమంత్రి కిషన్ రెడ్డి



న్యూఢిల్లీ,**ఆగస్టు 21,,ఆంధ్ర ప్రగతి** లోక్ సభలో ఇండియా కూటమి వ్యవహరిస్తున్న తీరు దురదృష్టకరమని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి తెలిపారు. రాజ్యాంగ సవరణను దేశమంతా స్వాగతిస్తుందని అన్నారు. ఈ సందర్భంగా ఢిల్లీలో ఆయన మీడియాతో మాట్లాడారు. రాజ్యాంగ సవరణ బిల్లు తీసుకొస్తే కాంగ్రెస్ ఎందుకు బాధపడుతోందని ప్రశ్నించారు. కాంగ్రెస్, ఇతర పార్టీల కోసం ఈ బిల్లు తీసుకురాలేదని, అన్ని పార్టీలకు వర్తించేలా బిల్లు తీసుకొచ్చామని కిషన్ రెడ్డి అన్నారు. ఉపరాష్ట్రపతి ఎన్నికల్లో బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ మద్దతు ఎవరడిగారని నిలదీశారు. చైనా, ఉక్రెయిన్ నుంచి రావాల్సిన యూరియా కొంత ఆలస్యమైందని, కాంగ్రెస్ ప్రభుత్వం అడిగినా అడగపోయినా యూరియా ఇస్తామని తెలియజేశారు. 50 వేల మెట్రిక్ టన్నుల యూరియా తెలంగాణకు వస్తోందని కిషన్ రెడ్డి పేర్కొన్నారు.

-------

# రాష్ట్రాల ఆదాయం తగ్గకుండా చూడాలి: భట్టి

న్యూఢిల్లీ,**ఆగస్టు 21,,ఆంధ్ర ప్రగతి** రాష్ట్రాల ఆదాయాలు క్షీణించకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని తెలంగాణ డిప్యూటి సిఎం భట్టి విక్రమార్క తెలిపారు. దక్షిణాది రాష్ట్రాలకు నిధుల పంపిణీ వాటా ప్రకారం జరగడం లేదని అన్నారు. ఢిల్లీలో జిఎస్టి సమావేశంలో భట్టి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ.. రాష్ట్రాల ఆదాయాలు పడిపోకుండా చర్యలు తీసుకోవడం తప్పనిసరి అని సూచించారు. సంక్షేమ పథకాలు, మౌలిక వసతుల ప్రాజెక్టులు దెబ్బతినే ప్రమాదం జరుగుతుందని తెలియజేశారు. దేశ ఆదాయ వృద్ధిలో రాష్ట్రాల కృషి గణనీయమని, జిఎస్టి రేట్ల సరళీకరణ, పన్ను భారం తగ్గించడం ఆహ్వానించదగినదే అని అన్నారు. దక్షిణాది రాష్ట్రాలకు జాతీయ ఆదాయం తగిన వాటా రావడం లేదని విమర్శించారు. పరిహార సెస్సు కొనసాగించి.. ఆదాయాన్ని పంచాలన్న భట్టి విక్రమార్క పేర్కొన్నారు.

# లిక్కర్ కేసులో కీలక పరిణామం

## రాజ్ కసిరెడ్డి ఆస్తులు సీజ్



అమరావతి,**ఆగస్టు 21,,ఆంధ్ర ప్రగతి** లిక్కర్ కేసులో మరో కీలక పరిణామం చోటుచేసుకుంది. వైకాపా ప్రభుత్వ హయాంలో జరిగిన మద్యం కుంభకోణంలో ప్రధాన నిందితుడు రాజ్ కెసిరెడ్డికి చెందిన మరిన్ని విలువైన ఆస్తులు, బ్యాంకు ఖాతాలను సీజ్ చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం అనుమతి మంజూరు చేసింది. ఈ కేసులో కెసిరెడ్డి సహా పలువురు నిందితులు, పలు సంస్థలకు చెందిన రూ.62 కోట్ల విలువైన ఆస్తులు జప్తు చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం రెండు జీవోల ద్వారా ఇప్పటికే అనుమతులు ఇచ్చింది. తాజాగా.. మరో రూ.13 కోట్లకు పైగా విలువ చేసే ఆస్తులు, బ్యాంకు ఖాతాలను జప్తు చేసేందుకు సీఐడీకి అనుమతులు జారీ

చేసింది. వైకాపా హయాంలో అక్రమ మద్యం అమ్మకాలతో వచ్చిన ముడుపుల ద్వారా పలు చోట్ల తన కుటు-ంబ సభ్యులు, బంధువుల పేరిట రూ.కోట్ల విలువ చేసే ఆస్తులు కొనుగోలు చేసినట్టు- సీఐడీ విచారణలో తేలింది. వీటిని సీజ్ చేసేందుకు అనుమతించాలని సీఐడీ రాష్ట్రప్రభుత్వాన్ని కోరడంతో అనుమతి మంజూరు చేసింది. అక్రమ మద్యం వ్యాపారం నుంచి సంపాదించిన మొత్తం రాజ్ కెసిరెడ్డి పేరిట తెలంగాణలోని రంగారెడ్డి జిల్లా షాబాద్ మండలం దామెరపల్లె, మాచన్ పల్లి గ్రామాల పరిధిలోని పలు సర్వే నెంబర్లలో రూ.కోట్ల విలువ చేసే 27.06 ఎకరాల భూమి కొనుగోలు చేసినట్లు- డాక్యుమెంట్లతో సహా సీఐడీ ఆధారాలు సేకరించింది. వివిధ ప్రాంతాల్లో కూడబెట్టిన ఆస్తుల విలువ ప్రభుత్వ లెక్కల ప్రకారం రూ. 13 కోట్లు- కాగా.. మార్కెట్ విలువ ప్రకారం రూ.వంద కోట్ల పైనే ఉంటుందని సీఐడీ వర్గాలు చెబుతున్నాయి. ఆస్తుల సీజ్కు ప్రభుత్వం ఆదేశాలివ్వడంతో కెసిరెడ్డి రాజశేఖరెడ్డి ఆస్తులు అటాచ్మెంట్ చేయాలని కోరుతూ విజయవాడలోని స్పెషల్ ఏసీబీ కేసుల విచారణ ప్రత్యేక న్యాయమూర్తి ముందు సిట్ అధికారులు పిటిషన్ వేయనున్నారు. కోర్టు తగిన విచారణ జరిపిన అనంతరం ఆస్తుల అటాచ్ మెంట్కు ఆదేశాలు జారీ చేసే అవకాశాలున్నాయి.

# గుంతలు పడిన రోడ్లపై టోల్ వసూలు చేయకూడదు

## వాహనదారులపై టోల్ బాదుడుపై ఎన్హెచ్ఏఐపై సుప్రీంకోర్టు ఫైర్.

## గుంతలు పడి, ట్రాఫిక్ జామ్ అయిన రోడ్లపై టోల్ వసూలు చేయకూడదని తీర్పు.




**ఆంధ్ర ప్రగతి అమరావతి ఆగస్టు 21:** గుంతలు పడిన, డ్రైవింగ్ చేయడానికి అనువుగా లేని, ట్రాఫిక్ జామ్ అయిన రహదారులపై వాహనాదారులను టోల్ చెల్లించాలని బలవంతం చేయరాదని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. త్రిస్సూర్ జిల్లాలోని పలియక్కర ప్లాజా వద్ద టోల్ వసూలును నాలుగు వారాలపాటు నిలిపివేస్తూ కేరళ హైకోర్టు ఇచ్చిన ఉత్తర్వును దేశ అత్యున్నత న్యాయస్థానం సమర్థించింది. సీజేఐ జస్టిస్ బీఆర్ గవాయ్ నేతృత్వంలోని జస్టిస్ కె.వినోద్ చంద్రన్, జస్టిస్ ఎన్వీ అంజరియాతో కూడిన ధర్మాసనం భారత జాతీయ రహదారుల ప్రాధికార సంస్థ (ఎన్హెచ్ఏఐ), టోల్ వసూల్ సంస్థ దాఖలు చేసిన అప్పీల్ను కొట్టివేసింది. ఈ క్రమంలో నిలిపివేసిన టోల్ వసూలు వల్ల కలిగే ఆర్థిక నష్టం కంటే పౌరుల సంక్షేమానికి తొలి ప్రాధాన్యం ఇచ్చామని ఈ సందర్భంగా ధర్మాసనం వ్యాఖ్యానించింది.

ఇటీవల కేరళలోని త్రిసూర్ జిల్లా ఎడప్పల్లి - మన్నుత్తి జాతీయ రహదారిలో భారీగా ట్రాఫిక్ జామ్ అయ్యింది. దీంతో గంట ప్రయాణానికి కాస్త ఏకంగా 12 గంటలు పట్టింది. దీనిపై స్థానిక మీడియా సైతం పెద్ద ఎత్తున కథనాలు ప్రచురించింది. ట్రాఫిక్కు సంబంధించిన వీడియోలు, ఫొటోలు సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి. ఈ క్రమంలో ట్రాఫిక్ను కేరళ హైకోర్టు డివిజన్ బెంచ్ తీవ్రంగా పరిగణించి కీలక నిర్ణయం తీసుకుంది. వాహనదారులు 4వారాల పాటు టోల్ చెల్లించవద్దని తీర్పునిచ్చింది. రహదారులు సరిగ్గా నిర్వహించకపోవడం, ట్రాఫిక్ రద్దీ కారణంగా హైవేలోకి ప్రవేశించడానికి అంతరాయం ఏర్పడినప్పుడు ప్రజల నుంచి టోల్ రుసుములు వసూలు చేయలేరని స్పష్టం చేసింది. ఈ తీర్పును సవాల్ చేస్తూ ఎన్హెచ్ఏఐ, టోల్ వసూల్ సంస్థలు సుప్రీంకోర్టును ఆశ్రయించగా చుక్కెదురైంది. కేరళ హైకోర్టు తీర్పును సుప్రీంకోర్టు సమర్థించింది.

హైకోర్టు వాదనతో ఏకీభవించిన సుప్రీంకోర్టు.

టోల్ చెల్లించే పౌరుడు మంచి రోడ్లను డిమాండ్ చేసే సంబంధిత హక్కును పొందుతాడనే కేరళ హైకోర్టు అభిప్రాయంతో సుప్రీంకోర్టు ధర్మాసనం ఏకీభవించింది. టోల్ చెల్లించే వారి హక్కు రక్షించకపోతే ఎన్ హెచ్ఏఐ లేదా లేదా దాని ఏజెంట్లు టోల్ చెల్లించమని డిమాండ్ చేయలేరని స్పష్టం చేసింది. "హైకోర్టు వాదనతో మేము ఏకీభవించకుండా ఉండలేం. చట్టబద్ధమైన నిబంధనల ప్రకారం ప్రజలు టోల్ ఫ్రీ రుసుము చెల్లించాల్సిన బాధ్యత వారి రహదారి వినియోగం అడ్డంకులు లేకుండా ఉంటుందనే హామీపై ఆధారపడి ఉంటుంది. ఎన్ హెచ్ఏఐ లేదా దాని ఏజెంట్లు అలాంటి సదుపాయాలను వినియోగదారుడి కల్పించడంలో విఫలమైతే ప్రజల చట్టబద్ధమైన అంచనాలను ఉల్లంఘించడమే అవుతుంది. ఇది టోల్ వ్యవస్థ పునాదిని దెబ్బతీస్తుంది. పౌరులు తాము ఇప్పటికే పన్నులు చెల్లించిన రోడ్లపై ప్రయాణించడానికి స్వేచ్ఛగా ఉండాలి. కాలువలు, గుంతల్లో ప్రయాణించడానికి మరిన్ని పన్నులు చెల్లించాల్సిన అవసరం లేదు." అని సుప్రీంకోర్టు ధర్మాసనం వ్యాఖ్యానించింది.

# మా పోటీ డిఎంకెతోనే

## సింహం సింగిల్గానే వస్తుంది -బిజెపి తమిళనాడుకు చేసిందేమీ లేదు

## మధురై సభలో నటుడు విజయ్ సింహగర్జన



చెన్నై,**ఆగస్టు 21,,ఆంధ్ర ప్రగతి** ఒక్కడినే వస్తా.. ఒక్కడినే పోరాడతా.. అడవిలో నక్కలు, తోడేళ్లు, జంతువులు ఎన్నో ఉంటాయి.. కానీ సింహం ఒంటరిగా ఉంటుంది.. ఒంటరిగా పోరాడుతుంది.. ఇది.. నటుడు, తమిళగ వెట్రి కజగం (టీ-వీకే) పార్టీ అధ్యక్షుడు విజయ్ భారీ బహిరంగ సభలో ఉగ్రూతలూగించిన డైలాగ్. పార్టీ ఏర్పాటు- చేసిన తర్వాత పెట్టిన రెండో మహానాడులో విజయ్ స్పీచ్ కు సభ దద్దరిల్లిపోయింది. వచ్చే ఎన్నికల్లో ఏదో చేసేలా ఉన్నాడు.. అనుకునేలా గురువారం ఏర్పాటు- చేసిన భారీ బహిరంగ సభ సాగింది. తమిళగ వెట్రి కజగం పార్టీ రెండో మహానాడు తమిళనాడు మధురై జిల్లాలో లక్షలాది జనసందోహం నడుమ జరిగింది. ఈ సభకు దాదాపు 4 లక్షల మంది అభిమానులు, కార్యకర్తలు హాజరయ్యారు. ఈ సందర్భంగా విజయ్ చేసిన స్టేట్ మెంట్స్ తమిళ రాజకీయాల్లో హీట్ పుట్టిస్తున్నాయి. తమకు బీజేపీ, డీఎంకే రెండూ శత్రువులేనని స్పష్టం చేశారు విజయ్. బీజేపీ ఐడియాలజీ పరంగా శత్రువైతే.. డీఎంకే రాజకీయ శత్రువు అని అన్నారు. 2026 అసెంబ్లీ ఎన్నికల్లో ఒంటరిగానే వస్తానని.. పొత్తు కోసం ప్రయత్నించే వారికి క్లారిటీ- ఇచ్చారు. వచ్చే ఎన్నికల్లో పోటీ- డీఎంకేతోనేనని స్పష్టం చేశారు. వచ్చే ఎన్నికల్లో తను ఏ నియోజకవర్గం నుంచి పోటీ- చేస్తారో ముందే ప్రకటించారు విజయ్. మధురై ఈస్ట్ అసెంబ్లీ స్థానం నుంచి బరిలోకి దిగనున్నట్లు- అనౌన్స్ చేశారు. మధురై జిల్లాలో ఉన్న పది స్థానాల్లో ఎక్కణ్నుంచైనా పోటీ- చేస్తానని.. టీ-వీకే క్యాడర్ మిగతా 234 నియోజకవర్గాల్లో పోటీ- చేయాలని.. టీ-వీకే కు ఓటు- వేస్తే అది తనకు ఓటేసినట్లేనని కార్యకర్తలను ఉద్దేశించి అన్నారు. డీఎంకే అధ్యక్షులు, సీఎం స్టాలిన్ పై విజయ్ తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. తమిళనాడు ప్రజలను స్టాలిన్ మోసం చేస్తున్నారని మండిపడ్డారు. ఎన్నికల్లో తప్పుడు హామీలు ఇచ్చి మహిళలను, ప్రభుత్వ ఉద్యోగులను, ప్రజలను మోసం చేశారని మండిపడ్డారు. 2026 ఎన్నికల్లో డీఎంకేను గద్దె దించాలని కేడర్ కు పిలుపునిచ్చారు. ప్రధాని మోదీ, బీజేపీలపై విజయ్ తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. తమిళనాడు ప్రజల అవసరాలను, కష్టాలను అర్థం చేసుకోవడంలో బీజేపీ విఫలమైందని అన్నారు. మరోవైపు ఏఐఏడీఎంకే పార్టీ ప్రస్తుత నాయకత్వం కారణంగా కేడర్ అసంతృప్తితో ఉందని మండిపడ్డారు. బీజేపీ కనుసన్నల్లో పార్టీని నడుపుతండటంతో కేడర్ భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారిందని అన్నారు. ఎంజీ రామచంద్రన్ ఏర్పాటు- చేసిన పార్టీ పరిస్థితి ఇలా కావడానికి కారణం ఆ పార్టీ నేతల అసమర్థతేనని విమర్శించారు. టీ-వీకే ప్రాధాన్యతలేంటో చెప్పారు ఆ పార్టీ అధ్యక్షులు విజయ్. మహిళలు, బాలికలు, వృద్ధుల క్షేమమే తమ పార్టీ లక్ష్యమని అన్నారు. యువకులు, రైతులు, కూలీలు, మత్స్యకారులు, వయోవృద్ధులు.. ఇలా అందరి సంక్షేమం కోసం తాము అధికారంలోకి వస్తామని చెప్పారు. -----------------

# బీహార్ ఓట్ల తొలగింపు ఒక్కటే సమస్యా

కొత్త పార్లమెంట్ భవనం అందుబాటులోకి వచ్చి రెండేళ్లు పూర్తి కావస్తోంది. కొత్త భవనంలో పాత విధానాలతోనే కార్యక్రమాలు సాగాయి. సరైన చర్చలకు ఆస్కారం కలగడం లేదు. వానాకాలం సమావేశాలు కూడా యథాలాపంగా సాగాయి. బీహార్ ఓట్ల గొడవతో విపక్షాలు సమస్యలపై చర్చకు పూనుకోలేదు. రాజకీయంగా లబ్ది పొందే క్రమంలో దీనిపై రగడ చేస్తూనే ఉన్నారు. ఇకపోతే రాజకీయ నాయకుల నేరచరిత్రకు సంబంధించిన బిల్లు బుధవారం పార్లమెంట్ ముందుకు వచ్చింది. పదవిలో ఉంటూ ఏదైనా నేరాల్లో ఇరుక్కుని జైలు పాలయితే ఎంతటి పదవిలో ఉన్నా, అది ఉద్వాసన జరిగేలా ఓ చట్టం తీసుకుని వచ్చారు. ఇది అందరికీ సంబంధించినదే. కానీ విపక్షాలు దీనిని కూడా తప్పు పట్టాయి. అంటే రాజకీయ నేతలు నేరాలు చేస్తే చూస్తూ ఊరుకోవాలా అన్నది అర్థంకావడం లేదు. చట్టం ఎవరికైనా ఒక్కటే. దీనిపై చర్చించడంలో విపక్షాలు విఫలం అయ్యాయి. బీహార్ ఒక్కటే దేశ సమస్య కాదు. అందుకే గత జూలై 21న సమావేశాలు ప్రారంభం కాగా ఇప్పటి వరకు పెద్దగా చర్చలు సాగలేదు. దేశం ఎదుర్కొంటున్న అనేకానేక సమస్యలు వారికి కానరావడం లేదు. ప్రధాన సమస్యలపైనా చర్చ చేయలేదు. ఓ రకంగా చెప్పాలంటే కేంద్రంలోని మోడీ ప్రభుత్వం మూడోసారి అధికారం చేపట్టాక చరిత్ర సృష్టించే నిర్ణయాలు తీసుకుంటుందని ఆశించారు. కానీ అలాంటి దేమీ కనిపించలేదు. మూడోదఫాలో మరింత సమర్థంగా, మరింత ఉత్సాహంగా పనిచేస్తానన్న మోడీ వచనాలు ఎక్కడా ప్రతిఫలించడంలేదు. దేశంలో అభివృద్ధి లక్ష్యంగా కార్యక్రమాలు సాగుతున్నాయన్న నమ్మకం కలిగించలేకపోయారు. ప్రజల సమస్యలను విస్తృతంగా చర్చించాలి. ఇందుకు విపక్షాలకు అవకాశం ఇవ్వడం ద్వారా సమస్యలపై చర్చ జరిపి ఉంటే బాగుండేది. దేశంలో ప్రస్తుత రాజకీయ వ్యవస్థ వల్ల దేశ ఆర్థిక వ్యవస్థపై తీవ్ర ప్రభావం చూపుతోంది. పటిష్టమైన ఎన్నికల విధానం కూడా అవసరం




ఉంది. ఇవన్నీ చర్చించడం ద్వారా నవ భారతానికి శ్రీకారం చుట్టాలి. 370 ఆర్టికల్‌ను రద్ద చేయడం లాంటి సాహసోపేత నిర్ణయాలు తీసుకున్న మోడీ ప్రభుత్వానికి ఈ నిర్ణయాలు ఏమంత పెద్దవి కాక పోవచ్చు. గవర్నర్ వ్యవస్థను రద్దు చేయడం ద్వారా ఆదర్శ రాజకీయాల కు శ్రీకారం చుట్టాలి. విపక్షాలు కూడా ఉపన్యాసాలకు, రాజకీయ వ్యాఖ్యలకు అలవాటు పడ్డారు. కేవలం బీహార్‌పై వాయిదా తీర్మానం చర్చించాలన్న ధోరణిలో ప్రజలు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలను మరచారు. అందువల్ల సమస్యలను గుర్తించి చర్చించాలన్న ఆలోచన లేకుండా సాగుతున్నారు. దీనిపై గందరగోళం సృష్టించడం ద్వారా తాము విజయం సాధించామని భావిస్తున్నారు. అధికారం యావలో కాంగ్రెస్ ఇలాంటి చెత్త నిర్ణయాలు సాగిస్తోంది. బీహార్ వ్యవహారం బీహార్లో చర్చించాలి. అక్కడే తేల్చుకోవాలి. లేదా ప్రశ్న రూపంలో పార్లమెంటులో చర్చకు రావాలి. ఇకపోతే దేశహితం కోసం మరిన్ని కఠిన చట్టాలను రూపొందించాలి. చర్చల్లో ప్రజలను భాగస్వామ్యం చేయాలి. ఎన్నికల్లో అక్రమాలు నిరోధించేలా నిర్ణయాలు రావాలి. ప్రజల జీవన ప్రమాణాలు పెరిగేలా చూడాలి. వారు అప్పుల్లో కూరుకుపోకుండా బతికేలా నిర్ణయాలు ఉండాలి. కానీ అలాంటి ప్రయత్నాలు కానరావడం లేదు. అలాగే పార్లమెంట్ సీట్ల సంఖ్యను పెంచడం... గవర్నర్ వ్యవస్థను రద్దు చేయడం కూడా అత్యావశ్యకమే. గవర్నర్ వ్యవస్థ ఈ మధ్యకాలంలో రాజకీయాంగా దుమారం రేపుతోంది. అలాగే ఖాజానాపైనా భారీగా భారం పడుతోంది. గవర్నర్ వ్యవస్థలేని రాజ్యాలను నడుపుకోవాల్సి ఉంది. అలాగే ఎప్పుడో 50 ఏళ్ల క్రితం ఉన్న జనాభాకు అనుగుణంగా పార్లమెంట్ సీట్లు ఉన్నాయి. 542 సీట్లతోనే కొనసాగిస్తున్నాం. ఈ క్రమంలో లోక్‌సభ, రాజ్యసభలతో పాటు, అసెంబ్లీల్లో సీట్ల సంఖ్య పెరగాల్సి ఉంది. వాటిని ప్రస్తుత జనాభాకు అనుగుణంగా పెంచుకోవాల్సిందే. కనీసం వేయి సీట్లు ఉంటేనే ఇప్పుడున్న జనాభాకు తగిన ప్రాతినిధ్యం దక్కదు. 140కోట్లు ఉన్న జనాభాకు అనగుణంగా పార్లమెంట్ సీట్లను పెంచుకోవాలి. అలాగే దేశానికి అనవసర వ్యవస్థగా ఉన్న గవర్నర్ వ్యవస్థను రద్దు చేయాలి. పంచాయితీల్లో ఎంపిటిసిలు,జడ్పీటీసిల వ్యవస్థను ఎత్తేయాలి. పార్లమెంట్, అసెంబ్లీ సీట్లను దేశ, రాష్ట్రాల జనాభాకు అనుగుణంగా పునర్వ్యవ స్థీకరణ జరగాలి. ఒకేదేశం, ఒకే చట్టం కోసం కసరత్తు జరుగుతున్న వేళ ఇలాంటి కీలక నిర్ణయాలు కూడా జరగాలి. ఇలాంటి అంశాలపై పార్లమెంటులో చర్చించివుంటే బాగుండేది. ఇకపోతే ఎపిలో కాకినాడను ఆనుకుని ఉన్న యానాంను పాండిచ్చేరిలో కాకుండా ఎపిలో విలీనం చేయడంపై ఇంతవరకు ఏ ఒక్కరూ ఎక్కడా ప్రస్తావించడం లేదు. దీంతో ప్రజలకు కూడా పాలనా కేంద్రం దగ్గర కాగలదు. దీనిపై పాలకులు ఎందుకనో డిమాండ్ చేయడం లేదు. ఇలాంటి వాటిని చర్చిస్తే మంచిది. ఇందుకోసం పార్లమెంటులో చర్చించాలి. వ్యవస్థల ద్వారా మేలు జరగాలి. ఉపయోగం కలగాలి. అంతేకానీ గుదిబండగా మారరాదు. అలాగే ఆర్థిక భారంగా కూడా మారరాదు. ఇప్పుడు ఎన్నికల సంస్కరణలతో పాటు రాజకీయ వ్యవస్థల పైనా విచారణ జరగాలి. గవర్నర్లు బిల్లుల తొక్కి పెట్టడంపై సుప్రీం కీలక వ్యాఖ్యలు చేసింది. ఇలాంటి వాటిని కూడా చర్చించాలి. అమిత్ షా ప్రవేశ పెట్టిన బిల్లులపైనా విపక్షాలు చర్చించాలి. తప్పులుంటే నిలదీయాలి. అంతేగాని గుడ్డిగా వ్యతిరేకించడం తగదు. అప్పుడే పార్లమెంట్ ఔన్నత్యం నిలుస్తుంది. అంతేగానీ తమకు అనుకూలంగా లని విషయాలపై అల్లరి చేయడం ద్వారా ప్రజలను అవమానపర్చరాదు.

# యూరియాపై ఎందుకీ దోబూచులాట

## వ్యవసాయ విధానంపై స్పష్టత ఏదీ

## సేంద్రియ వ్యవసాయం చర్యలేవీ

**హైదరాబాద్,ఆగస్ట్21:** యూరియా కోసం రైతులు రోడ్డెక్కుతుంటే ప్రభుత్వం బాధ్యతాయుత ప్రకటన చేయడం లేదు. లేఖలు రాసినా స్పందించడం లేదు. ఇదేదో తమకు సంబంధించిన వ్యవహారం కాదన్న విధంగా మౌనంగా ఉన్నారు. తెలంగాణలో ఇటీవలి వరకు బిజెపి నేతలు ఎదురుదాడి చేశారు. తగినంతగా యూరియా సరఫరా చేసినా బ్లాక్ మార్కెట్‌కు తరలించారని విమర్శలు చేశారు. ఇంతగా బాధ్యతా రహితంగా ప్రకటన చేయడం ఎంతవరకు సమంజసం. రైతులని కాపాడుకుని, వ్యవసాయాన్ని పండగ చేస్తామంటున్న ప్రభుత్వాలు ఆ దిశగా అడుగులు వేయాలి. చిత్తశుద్ధితో పనిచేసే వ్యవస్థను రూపొందించాలి. రాష్ట్రంలో ఎరువుల కొరత పాపం ముమ్మాటికీ రాష్ట్రంలోని కాంగ్రెస్, కేంద్రంలోని బీజేపీలదే. ఎరువులను కొందరు కాంగ్రె స్ నాయకులు బ్లాక్ మారెట్‌లో అమ్ముకుంటున్నారన్న ఆరోపణలపై కేంద్ర ప్రభుత్వం సమగ్ర దర్యాప్తు జరిపి చర్యలు తీసుకోవాలి. 70 లక్షల మంది తెలంగాణ రైతులు యూరియా కోసం అల్లాడుతుంటే బీజేపీలు నేతలు మాట్లాడక పోవడం దారుణం. ఎరువుల కొరతపై కేం÷-రం స్పష్టత ఇవ్వాలి. రెండు నెలలుగా తెలంగాణలోని ఏ పల్లె చూసినా రైతుల దయనీయ పరిస్థితి కనిపిస్తున్నది. ఎరువుల కోసం చాంతాడంత లైన్లో ఎండలో ఎండుతూ, వానలో తడుస్తూ నిలబడి రైతులు అవస్థలు పడుతున్నారు. యూరియా కోసం దుకాణాల ముందు మహిళా రైతులు రాత్రంతా పడిగాపులు పడే పరిస్థితికి వచ్చింది. రైతులను ఓటు బ్యాంకుగా చూడకుండా మనకు పట్టెడు అన్నం పెట్టే తల్లిగా చూసుకోవాలి. రైతుల సమస్యలను పట్టించుకునే దిశగా కేంద్ర, రాష్ట్రప్రభుత్వాలు కీలక నిర్ణయాలు తీసుకోవాలి. ఏటా ఒక విధానంగా గాకుండా, రుణమాఫీలు అవసరం లేని విధంగా రైతులు స్వయం సమృద్ధిగా ఎదిగేలా చేయాలి. కేవలం యూరియా కొరతతోనే అన్నదాతలు పడిగాపులు పడుతుంటే ఎందుకు ఇంత నిర్లక్ష్యమో తెలియాలి. మన అసవరాలకు సరిపడా కందులు, మిరప, ఇతర పంటలను రైతులు చెమటోడ్చి పండించినా వాటిని కొనుగోలు చేయడం లేదు. రైతుల సమస్యలు రాజకీయ పక్షాలకు ప్రచార కార్యక్రమం గానే మిగిలిపోయాయి. పాలకపక్షం అయినా, ప్రతిపక్షం అయినా రైతుల సమస్యలను పరిష్కరించడానికి చిత్తశుద్ధితో ఆలోచించడం లేదు. వ్యవసాయరంగంలో విప్లవాత్మక నిర్ణయాలు తీసుకోవాల్సిన సమయం వచ్చింది. పంటల ఎగుమతులు లక్ష్యంగా వ్యవసాయం మారాలి. సేంద్రియం వైపు సాగు మళ్లకుంటే ప్రజలు మరింతగా అనారోగ్యం పాలు కాగలరని నిపుణులు హెచ్చరిస్తున్నారు. బహుళ జాతి కంపెనీలకూ ఎర్ర తివాచీలు పరుస్తున్న ప్రభుత్వాలు రైతులను అనుత్పాదక రంగాలుగా చూస్తున్న తీరు మారాల్సి ఉంది. ఈ ఆధునిక ఆర్థిక వ్యవస్థలో రైతుల సమస్యలు మరింత జఠిలం అవుతున్నాయే తప్ప పరిష్కారం కావడం లేదు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు స్పష్టమైన వ్యవసాయిక విధానం లేకపోవడం రైతుల పాలిట శాపంగా మారిపోయింది. ఫ్రీ మార్కెట్ అనేది ఒక అభూత కల్పన మాత్రమే అయ్యింది. దేశ ఆర్థిక వ్యవస్థ 8నుంచి 9శాతం వరకూ వృద్ధి జరుగుతున్నప్పటికీ, వ్యవసాయ ఉత్పత్తులు పెరుగుతన్నా రైతుల ఆర్థిక వ్యవస్థ మాత్రం బాగుపడడం లేదు. అవసరం లేకున్నా ఇబ్బడిముబ్బడిగా ఆహారధాన్యాలను దిగుమతి చేసుకోవడం కూడా రైతులకు శాపంగా మారింది. కల్తీలు కూడా రైతును కాటేస్తున్నాయి. పంటల విధానంలో శాస్త్రీయ దృక్పథం లోపించడం, సేంద్రియ ఎరువుల బదులు రసాయన ఎరువులు వాడడం వల్ల భూమి సారం తగ్గుతోంది. ఏ పంటపండించినా గిట్టుబాటు ధరలు లభించడం లేదు. మనరైతులనే ప్రోత్సహించి పంటల దిగుబడి పెంచుకోవాలి. పెరిగిన ఉత్పత్తులను ఎగుమతి చేసుకునేలా విధానాలు రూపొందించాలి. రైతులను కాపడుకునేలా రైతాంగ విధానాలు వస్తే తప్ప వారు బతికి బట్ట కట్టేలా లేరు. కరువులు వచ్చినా, వర్షాలు కురిసినా రైతుల దుర్భర పరిస్థితులలో ఎలాంటి మార్పూ కనిపించడం లేదు. మరోవైపు ప్రతి సంవత్సరం వేలాది మంది రైతులు పట్టణాలకు వలస వెళ్ళి దినసరి కూలీలుగా మారుతున్నారు. చిన్నాచితక వ్యాపారాలతో తోపుడు బళ్లు నడుపుతున్నారు. వ్యవసాయ భూమి లేని కూలీలు కౌలుకు తీసుకొని నష్టాలపాలయి బ్రతుకునీడ్చలేక, అవమానం భరించలేక, చివరికి ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు.గిట్టుబాటు ధరలు లేక



వచ్చిన ఆదాయం కూలీల ఖర్చుకే సరిపోతుంది. ప్రతి ఎకరాకు కౌలు 10 వేల నుంచి 25 వేల రూపాయల వరకు భూమి యజమానులకు చెల్లించవలసి వస్తుంది. లక్షలాది మంది రైతులు వర్షాలు కురిసి కాలం మంచిగా అయినప్పటికీ ధరలు రాక నష్టపోతు న్నారు. వర్షాలు లేని సంవత్సరంలో పంటలు ఎండిపోయి నష్ట పోతున్నారు. కాలం అయినా గాని, కరువు అయినా గాని రైతుకు మిగిలేది అప్పులే. మార్కెట్‌లో రైతును దోచుకునే శక్తులు నిరాటంకంగా విజృంభి స్తూనే ఉన్నాయి. వ్యవసాయ ఉత్పత్తి వ్యయాలు అనేక రెట్లు పెరిగిపోవడంతో పాటు విత్తనాల దగ్గర నుంచి నకిలీలు రైతులను కుంగదీస్తున్నాయి. చాలామంది రైతులు, కౌలుదారులు బ్యాంకు రుణాలు పొందలేక పోతున్నారు, వడ్డీ వ్యాపారస్థుల దగ్గర అప్పు తీసుకుంటే తడిసి మోపెడవుతుంది. ఈ సమస్యలను అధిగమించి రైతుకు అండగా ఉండాల్సిన ప్రభుత్వాలు రుణామాఫీ ప్రకటించి మొక్కుబడి తీర్చుకుంటున్నారు. సేంద్రియ వ్యవసాయానికి ప్రోత్సాహకాలు పెంచాలి.

# నిగ్రహం కోల్పోతున్న నేతలు

## విమర్శల్లో బజారు భాష తగదు

రాజకీయాల్లో విమర్శలు సహజమే. కానీ దానికోసం ఉపయోగిస్తున్న భాషే జుగుప్స కలిగిస్తోంది. నేతలు హుందాగా మాట్లాడాలి. హుందాగా వ్యవహరించాలి. మాటతీరు మనిషి హుందాతనం పెంచుతుంది. అవతలి వ్యక్తిపై ఎంతటి కసి ఉన్నా, వ్యతిరేకత ఉన్నా భాషతో జాగ్రత్తా ఉండాలి. మాట్లాడేప్పుడు నిగ్రహంతో మాట్లాడాలి. ఏదిపడితే అది మాట్లాడడం సరికాదు. భాషను పరిమితి మేరకు ఉపయోగించాలి. మరీ ముఖ్యంగా అధికారంలో ఉన్నప్పుడు కొంత నిగ్రహంగా మాట్లాడాలి. ఎన్నికల సమయంలో ప్రచారం కోసం భాషను ఇష్టానుసారం ఉపయోగిస్తున్నారు. వాడరాని పదాలన్నీ వాడేస్తున్నారు. సరే ఎన్నికల ప్రసంగం కాబట్టి వదిలేద్దామని అనుకుంటే..నిత్య జీవితంలో కూడా పత్రికల్లో వాడని భాషను వాడుతున్నారు. ఇష్టానుసారం మాటలు తూలుతున్నారు. అధికారంలో ఉన్నా..విపక్షంలో ఉన్నా నేతలు తమ మాటల్లో అడ్డమైన తిట్లు, బూతులు, ఇతరత్రా వాడకూడని పదాలు దొర్లకుండా చూసుకోవాలి. ఎదుటివారి మీద ఎంతగా కోపం



ఉన్నా..అందుకు అనుగుణంగానే భాషను ఉపయోగించాలి. ఈ విషయంలో దివంగత వాజ్‌పేయ్ ప్రసంగాలు ఆదర్శంగా తీసుకోవాలి. ఆయన ఎప్పుడూ పరుషంగా మాట్లాడిన సందర్భాలు లేవు. విమర్శలను కూడా సుతిమెత్తగా చేసేవారు. ఒకవేళ ఎవరైనా తనపై విరుచుకు పడ్డా..ఆయన అంతకు మించిన సంయమనంతో సమాధానం చెప్పేవారు. ఒకవేళ పరుష పదజాలంతో ఎవరైనా దూషిస్తే..మీకు ఇది ఉచితం కాదని సున్నితంగా హెచ్చరిక చేసేవారు. భాష విషయంలో ఈ మధ్య కెటిఆర్, జగన్ పోటీపడి విమర్శలు చేస్తున్నారు. పలు సందర్భాల్లో సిఎం రేవంత్ రెడ్డి కూడా కట్టుతప్పుతున్నారు. సిఎంగా ఆయనకు ఇది ఉచితం కాదు. మంత్రిగా, సిఎంగా చేసిన కెటిఆర్, జగన్‌లకుకూడా ఇది సరికాదు. మహిళానేత రోజా కూడా ఇలాగే మాట్లాడుతుంటారు. తాము పదవుల్లో ఉన్నా లేకున్నా జ్ఞానం లేకుండా మాట్లాడరాదు. ఇలాంటివి ప్రజలు గుర్తిస్తారు. అలాగే హర్షించరని కూడా గుర్తించాలి. తెలంగాణ ఎన్నో సమస్యలను ఎదుర్కొంటోంది. ఇంకా వాటిని కాంగ్రెస్ గుర్తించనే లేదు. వాటిపైన దృష్టిని కాస్తా ఇప్పుడు విమర్శల మీదకు మరల్చారు. ఎదుటి వారితో సై అంటే సై అనేలా మాటల తూటాలు పేలుతున్నారు. రాజకీయ నాయకులు భాష వాడేప్పుడు నోరు జారరాదని మాజీ ఉపరాష్ట్రపతి వెక్కయ్యనాయుడు పదేపదే హెచ్చరిస్తున్నారు.

## డీఎస్సీ అభ్యర్థుల నిరీక్షణకు తెర... రేపే (ఆగస్టు 22)మెరిట్ జాబితా విడుదల




ఆంధ్రప్రదేశ్‌లో మెగా డీఎస్సీ-2025 రాసిన వేలాది మంది అభ్యర్థుల నిరీక్షణకు తెరపడనుంది. అత్యంత ఉత్కంఠగా ఎదురుచూస్తున్న మెరిట్ జాబితాను ఆగస్టు 22వ తేదీన విడుదల చేయనున్నట్లు పాఠశాల విద్యాశాఖ గురువారం ఒక ప్రకటనలో స్పష్టం చేసింది. ఇప్పటికే టెట్ మార్కుల సవరణ, స్పోర్ట్స్ కోటా మెరిట్ జాబితా రూపకల్పన వంటి ప్రక్రియలు పూర్తయిన నేపథ్యంలో, తుది మెరిట్ జాబితాను విడుదల చేసేందుకు అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు.మెగా డీఎస్సీ-2025 కన్వీనర్ ఎం.వి.కృష్ణారెడ్డి ఈ వివరాలను వెల్లడించారు. మెరిట్ జాబితాను డీఎస్సీ అధికారిక వెబ్‌సైట్‌తో పాటు, ఆయా జిల్లాల విద్యాశాఖాధికారుల (డీఈఓ) వెబ్‌సైట్లలో కూడా అందుబాటులో ఉంచుతామని తెలిపారు. అభ్యర్థులు కేవలం ఈ అధికారిక వెబ్‌సైట్ల ద్వారా మాత్రమే సమాచారాన్ని పొందాలని ఆయన సూచించారు.మెరిట్ జాబితా విడుదల తర్వాత నియామక ప్రక్రియలో భాగంగా, వివిధ కేటగిరీల కింద పోస్టులకు ఎంపికయ్యే అవకాశం ఉన్న అభ్యర్థులకు (జోన్ ఆఫ్ కన్సిడరేషన్) వారి వ్యక్తిగత లాగిన్ ద్వారా కాల్ లెటర్లు పంపనున్నట్లు కృష్ణారెడ్డి వివరించారు. కాల్ లెటర్ అందుకున్న అభ్యర్థులు సర్టిఫికెట్ల వెరిఫికేషన్‌కు హాజరు కావాల్సి ఉంటుంది. అయితే, వెరిఫికేషన్‌కు హాజరయ్యే ముందే తమ ఒరిజినల్ సర్టిఫికెట్లను అధికారిక వెబ్‌సైట్‌లో తప్పనిసరిగా అప్‌లోడ్ చేయాలని స్పష్టం చేశారు.వెరిఫికేషన్ సమయంలో అభ్యర్థులు తమ ఒరిజనల్ సర్టిఫికెట్లతో పాటు, ఇటీవల తీసుకున్న కుల ధ్రువీకరణ పత్రం, గెజిటెడ్ అధికారితో ధ్రువీకరించిన మూడు సెట్ల జిరాక్స్ కాపీలు, 5 పాస్‌పోర్ట్ సైజు ఫోటోలను తీసుకురావాలని సూచించారు. ఏయే సర్టిఫికెట్లు తీసుకురావాలో తెలిపే పూర్తి చెక్‌లిస్ట్‌ను కూడా డీఎస్సీ వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంచినట్లు తెలిపారు. నిర్దేశిత సమయంలో వెరిఫికేషన్‌కు హాజరుకాని లేదా సరైన పత్రాలు సమర్పించని అభ్యర్థులు తమ అవకాశాన్ని కోల్పోతారని, మెరిట్‌లో తర్వాతి స్థానంలో ఉన్నవారికి ఆ అవకాశం దక్కుతుందని హెచ్చరించారు.

# జాక్ క్రాలీ అద్భుతమైన బ్యాటింగ్



ఇంగ్లాండ్‌లో 'ది హండ్రెడ్' టోర్నమెంట్ మ్యాచ్‌లు శరవేగంగా సాగుతున్నాయ్. ఇందులో ఆగస్టు 20న లండన్ స్పిరిట్, నార్తర్న్ సూపర్‌చార్జర్స్ మధ్య మ్యాచ్ జరిగింది. ఈ మ్యాచ్‌లో డేవిడ్ వార్నర్, కేన్ విలియమ్సన్ వంటి దిగ్గజ ఆటగాళ్లు బరిలోకి దిగినప్పటికీ.. జాక్ క్రాలీ తన అద్భుతమైన బ్యాటింగ్‌తో అదరగొట్టాడు. జాక్ క్రాలీ తన పదునైన బ్యాటింగ్‌తో అతడి జట్టు నార్తర్న్ సూపర్‌చార్జర్స్‌ను విజయపథంలో నడిపించాడు. ఈ మ్యాచ్‌లో, లండన్ స్పిరిట్ 8 వికెట్ల తేడాతో ఓటమిని ఎదుర్కోవాల్సి వచ్చింది. ఈ మ్యాచ్‌లో లండన్ స్పిరిట్ మొదట బ్యాటింగ్ చేసింది. డేవిడ్ వార్నర్, కేన్ విలియమ్సన్ వంటి దిగ్గజ ఆటగాళ్లు ఉన్నప్పటికీ.. ఆ జట్టు పూర్తిగా నిరాశపరిచింది. నార్తర్న్ సూపర్‌చార్జర్స్‌పై డేవిడ్ వార్నర్ తన ఖాతాను కూడా తెరవలేకపోయాడు. కేన్ విలియమ్సన్ కేవలం 10 పరుగులకే పెవిలియన్ చేరాడు. దీని తర్వాత, ఓల్లీ పోప్ అజేయంగా 52 పరుగులు చేశాడు. దీంతో లండన్ స్పిరిట్ 100 బంతుల్లో 135 పరుగులు చేయగలిగింది. నార్తర్న్ సూపర్‌చార్జర్స్ 136 పరుగుల లక్ష్యాన్ని సునాయాసంగా ఛేధించగలిగింది. దీనికి జాక్ క్రాలీ, డేవిడ్ మలన్ సహాయం చేశారు. ఈ ఇద్దరు ఓపెనర్లు మొదటి వికెట్‌కు 63 పరుగులు జోడించారు. దీని తర్వాత డేవిడ్ మలన్ అవుట్ కాగా.. జాక్ క్రాలీ ఒక ఎండ్ నుంచి పరుగుల వరద పారించాడు. తన ఇన్నింగ్స్‌లో 38 బంతులు ఎదుర్కొని అజేయంగా 55 పరుగులు చేశాడు. 66 నిమిషాల పాటు కొనసాగిన ఈ ఇన్నింగ్స్‌లో జాక్ క్రాలీ స్ట్రైక్ రేట్ 144.73 కాగా.. మొత్తం 5 ఫోర్లు, 2 సిక్సర్లు బాదాడు. ది హండ్రెడ్ టోర్నమెంట్‌లో ఇప్పటివరకు ఆడిన 6 మ్యాచ్‌లలో లండన్ స్పిరిట్.. నాలుగో ఓటమిని చవిచూసింది. అటు నార్తర్న్ సూపర్‌చార్జర్స్‌కు ఇది నాల్గవ విజయం. తన అద్భుతమైన ఇన్నింగ్స్‌కు జాక్ క్రాలీ ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్‌గా ఎంపికయ్యాడు.

# సంజూ కోసం రెండు ఫ్రాంచైజీల పోటీ



ఐపీఎల్ 2026 కోసం ఫ్రాంచైజీలు అప్పుడే సన్నాహాలు ప్రారంభించేశాయి. ఇంటర్నల్ ట్రేడింగ్‌లో భాగంగా ఆటగాళ్లను మార్చుకునేందుకు ప్రయత్నిస్తున్నారు. సంజూ శామ్సన్ కోసం ఇప్పుడు రెండు ఫ్రాంచైజీలు పోటీ పడుతున్నాయి. సంజూ శామ్సన్ కోసం కొత్తగా కోల్‌కతా నైట్‌రైడర్స్ బేరసారాలు మొదలెట్టింది. పూర్తి వివరాలు ఇలా ఉన్నాయి. ఐపీఎల్ 2026 కోసం కోల్‌కతా నైట్‌రైడర్స్ జట్టుకు ఓ మంచి కెప్టెన్ అవసరం ఉంది. అందుకే ఈ జట్టు యాజమాన్యం ఇప్పుడు రాజస్థాన్ రాయల్స్ కెప్టెన్ సంజూ శామ్సన్‌పై కన్నేసింది. సంజూ శామ్సన్‌కు కెప్టెన్‌గా మంచి అనుభవం ఉండటమే కాకుండా అద్భుతమైన బ్యాటర్ కమ్ వికెట్ కీపర్. ఐపీఎల్ 2025 మెగా వేలానికి ముందు ఆర్ఆర్ జట్టు ఇతడిని 18 కోట్లకు రిటైన్ చేసుకుంది. మరిప్పుడు సంజూని వదులుకుంటుందా అంటే అవుననే సమాధానం వస్తోంది. ఎందుకంటే ఇప్పటికే రాజస్థాన్ రాయల్స్ యాజమాన్యం చెన్నై సూపర్ కింగ్స్‌కు ఓ ఆఫర్ చేసింది. సీఎస్కేకు చెందిన ఆల్‌రౌండర్లు రవీంద్ర జడేజా, శివమ్ దూబేను ఇస్తే సంజూని ఇస్తామని చెప్పింది. అయితే రవీంద్ర జడేజాను వదులుకునేందుకు ఇష్టం లేని సీఎస్కే ఈ ఆఫర్ నిరాకరించింది. దాంతో ఇప్పుడు సంజూ కోసం కోల్‌కతా నైట్‌రైడర్స్ బేరాలు మొదలెట్టింది. కోల్‌కతా నైట్‌రైడర్స్ యాజమాన్యం తమ ఆటగాళ్లు రమణదీప్ సింగ్, రఘువంశీని ఇచ్చేసి సంజూ శామ్సన్‌ని తీసుకోవాలనుకుంటోంది. అదనంగా 11 కోట్లు కూడా ఇస్తుంది. ఎందుకంటే కేకేఆర్ ఇవ్వాలనుకున్న ఆటగాళ్ల విలువ 7 కోట్లు కాగా సంజూ శామ్సన్ ట్రేడ్ విలువ 18 కోట్లు. కేకేఆర్ చేసిన ప్రతిపాదన ఆర్ఆర్ జట్టుకు బాగానే గిట్టుబాటవుతుంది. ఎందుకంటే రమణదీప్ వంటి మంచి ఫినిషర్ రావడమే కాదు 11 కోట్లు కలిసొస్తాయి. అందుకే కేకేఆర్ చేసిన ఆఫర్ రాజస్తాన్ రాయల్స్ ఒప్పుకునే అవకాశం కన్పిస్తోంది. సంజూ శామ్సన్ కూడా రాజస్థాన్ రాయల్స్ జట్టు నుంచి తనను రిలీజ్ చేయాలంటూ స్వయంగా కోరుకున్నాడు. అందుకే సంజూ కోసం వివిధ ఫ్రాంచైజీలు ప్రయత్నాలు ప్రారంభించాయి. ఐపీఎల్ 2024 టైటిల్ గెలిచిన తరువాత కెప్టెన్‌ను తప్పించి ఘోరమైన తప్పు చేసినట్టుగా విమర్శలు ఎదుర్కొంటున్న కేకేఆర్ జట్టుకు అర్జెంటుగా మంచి అనుభవం కలిగిన కెప్టెన్ కమ్ బ్యాటర్ అవసరం. సంజూ శామ్సన్‌లో ఈ లక్షణాలు ఉండటమే కాకుండా మంచి కీపర్ కూడా కావడంతో కేకేఆర్‌కు మరింత లబ్ది చేకూరనుంది. అందుకే సంజూ కోసం కేకేఆర్ గట్టిగా ప్రయత్నించవచ్చు.

# పాకిస్థాన్‌తో తలపడేందుకు ఎలాంటి అభ్యంతరం లేదు

**పాకిస్థాన్ జట్టు భారత్‌కు వచ్చేందుకు అనుమతి ఇవ్వలేం**

**కీలక నిర్ణయం తీసుకున్న భారత ప్రభుత్వం**



పాకిస్థాన్‌తో జరిగే ఎలాంటి క్రీడా పోటీల్లో పాల్గొనకూడదని భారత ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. దీంతో పాటు ద్వైపాక్షిక పోటీలో భాగంగా పాకిస్థాన్ జట్టు భారత్‌కు వచ్చేందుకు అనుమతి ఇవ్వబోమని తేల్చి చెప్పింది. అయితే అంతర్జాతీయ టోర్నమెంట్లలో పాకిస్థాన్‌తో తలపడేందుకు ఎలాంటి అభ్యంతరం లేదని తెలిపింది. ఈ క్రమంలోనే త్వరలో జరగబోయే ఆసియా కప్‌లో భారత్‌ను ఆడకుండా అడ్డుకోబోమని కేంద్ర క్రీడల మంత్రిత్వ శాఖ వెల్లడించింది. ఈ మేరకు భారత్– పాకిస్థాన్ అంతర్జాతీయ మ్యాచ్‌లపై కొత్త విధానాన్ని ప్రటించింది. ఇది తక్షణమే అమల్లోకి వస్తుందని వివరించింది. అయితే, ఒలింపిక్ ఛార్టర్ ప్రకారం అంతర్జాతీయ టోర్నమెంట్లలో పాకిస్థాన్‌తో తలపడేందుకు ఎలాంటి అభ్యంతరం లేదని తెలిపింది. ఇలాంటి టోర్నమెంట్‌లో భాగంగా పాకిస్థాన్‌లో పర్యటించేందుకు అనుమతి ఇస్తారా అని ప్రశ్నించగా, అప్పటి పరిస్థితుల ఆధారంగా నిర్ణయం తీసుకుంటామని తెలిపింది. పహల్గాం ఉగ్రదాడి నేపథ్యంలో పాకిస్థాన్‌తో సంబంధాలు తెంచుకోవాలన్న డిమాండ్లు పెద్ద ఎత్తున వచ్చాయి. దీంతో ఇటీవలే జరిగిన వరల్డ్ ఛాంపియన్‌షిప్ ఆఫ్ లెజెండ్స్‌లో కూడా భారత్–పాకిస్థాన్ మ్యాచ్‌ను జరగలేదు. ఈ పరిస్థితుల్లో ఆసియా కప్‌లో ఏమి జరుగుతుందన్న దానిపై క్రికెట్ అభిమానులు ఆసక్తిగా ఎదురు చూశారు. అయితే, తాజాగా కేంద్రం అంగీకారం తెలపడంతో భారత్– పాక్ మ్యాచ్ జరగనుంది. ఈ టోర్నీలో గ్రూప్ దశలో భారత్– పాకిస్థాన్ రెండు సార్లు తలపడే అవకాశం ఉంది. సెప్టెంబర్ 14, 21 తేదీ (గ్రూప్, సూపర్ 4 దశ)ల్లో భారత్–పాక్ మ్యాచ్ ఆడనుంది. అంతేకాకుండా నాకౌట్ దశలోనూ మరోసారి ఇరుజట్లు పోటీపడే ఛాన్స్ కూడా ఉంది. ఫలితంగా ఇరు జట్లు మూడు సార్లు ఆడే అవకాశం ఉంది. ఈ మ్యాచ్‌లు అన్నింటికీ దుబాయ్ స్టేడియం వేదిక కానుంది.

# శ్రేయస్ అయ్యర్‌కు అన్యాయం జరిగింది

**పాకిస్థాన్‌లో ఉండుంటే ఉన్నత స్థాయి గౌరవం దక్కేది**

**పాకిస్థాన్ మాజీ క్రికెటర్ బాసిత్ అలీ**

ఆసియా కప్ 2025 జట్టులో శ్రేయస్ అయ్యర్, యశస్వి జైస్వాల్ వంటి ఆటగాళ్లను ఎంపిక చేయకపోవడం ప్రకంపనలు సృష్టిస్తోంది. కేవలం భారత్‌లోనే కాకుండా పాకిస్థాన్‌లో కూడా దీని గురించి చర్చిస్తున్నారు. ఆసియా కప్ జట్టు నుంచి నుంచి శ్రేయస్ అయ్యర్, యశస్వి జైస్వాల్, మహ్మద్ సిరాజ్, మహ్మద్ షమీ వంటడి ఆటగాళ్లను తప్పించడంపై పాకిస్థాన్ మాజీ క్రికెటర్ బాసిత్ అలీ ఆశ్చర్యం వ్యక్తం చేశారు. శ్రేయస్ అయ్యర్‌కు అన్యాయం జరిగిందని.. ఈ ఆటగాళ్లు పాకిస్థాన్‌లో ఉండుంటే వారికి ఉన్నత స్థాయి గౌరవం దక్కేదని ఆయన అన్నారు. ఆసియా కప్ కోసం భారత్ ప్రకటించిన 15 మంది సభ్యుల జట్టులో శ్రేయస్ అయ్యర్, యశస్వి జైస్వాల్, మహ్మద్ సిరాజ్, మహ్మద్ షమీలకు చోటు దక్కకపోవడంపై బాసిత్ అలీ తన ఆశ్చర్యాన్ని వ్యక్తం చేశారు. ఇటీవల ముగిసిన ఐపీఎల్ 2025లో శ్రేయస్ అయ్యర్ అద్భుతంగా రాణించాడు. 17 మ్యాచ్‌లలో 50.33 సగటు, 175.07 స్ట్రైక్ రేట్‌తో 604 పరుగులు చేసి ఈ సీజన్‌లో ఆరో అత్యధిక పరుగులు చేసిన బ్యాటర్‌గా నిలిచాడు. అయినప్పటికీ శ్రేయస్ అయ్యర్‌కు జట్టులో చోటుదక్కకపోవడం గమనార్హం. కమ్రాన్ అక్మల్‌తో కలిసి ఓ యూట్యూబ్ షోలో బాసిత్ అలీ మాట్లాడుతూ.."శ్రేయస్ అయ్యర్, యశస్వి జైస్వాల్, మహ్మద్ సిరాజ్, మహ్మద్ షమీ పాకిస్థాన్‌లో ఉండుంటే వారు 'ఏ' కేటగిరీలో ఉండేవారు" అని అన్నారు. "అయ్యర్‌కు అన్యాయం జరిగింది. అతను జట్టులో ఉండాల్సింది" అని బాసిత్ అలీ అన్నారు. భారత్‌కు ఏ జట్టు గట్టి పోటీ ఇస్తుందో కూడా బాసిత్ అలీ పేర్కొన్నారు. ఈ విషయంలో పాకిస్థాన్ పేరు చెప్పకుండా శ్రీలంకను పేర్కొనడం విశేషం. "భారత జట్టు చాలా పటిష్టంగా ఉంది, వారికి శ్రీలంక మాత్రమే పోటీ ఇవ్వగలదు" అని ఆయన అన్నారు. ఆసియా కప్‌లో భారత్ తమ మొదటి మ్యాచ్‌ను సెప్టెంబర్ 10న యూఏఈతో ఆడుతుంది. ఆ తర్వాత సెప్టెంబర్ 14న పాకిస్తాన్‌తో హై–వోల్టేజ్ మ్యాచ్ జరగనుంది. ఈ రెండు మ్యాచ్‌లు దుబాయ్‌లో జరుగుతాయి. ఆ తర్వాత భారత్ తన చివరి లీగ్ మ్యాచ్‌ను సెప్టెంబర్ 19న అబుదాబిలో ఒమన్‌తో ఆడనుంది.



# సెలెక్టర్ల కమిటీ నుంచి శరత్‌కు ఉద్వాసన

**అజిత్ అగార్కర్ కాంట్రాక్ట్ మార్చిన బీసీసీఐ**

టీమిండియా చీఫ్ సెలెక్టర్ అజిత్ అగార్కర్ పదవీకాలాన్ని భారత క్రికెట్ నియంత్రణ మండలి (బీసీసీఐ) పొడిగించింది. సెలెక్టర్ల కమిటీ ఛైర్మన్‌గా వ్యవహరించేందుకు ఆయనతో కుదుర్చుకున్న కాంట్రాక్టు వ్యవధిని 2026 జూన్ వరకు పొడిగించింది. దీనిపై కొన్ని నెలల ముందే బీసీసీఐ నిర్ణయాన్ని తీసుకున్నప్పటికీ, తాజాగా గురువారం రోజు ఈ విషయం బయటికి వచ్చింది. ప్రస్తుత సవాళ్లను ఎదుర్కొనేలా భారత క్రికెట్ జట్టును కూర్చడంలో అజిత్ అగార్కర్ చూపుతున్న నేర్పు, సమయ స్ఫూర్తి బీసీసీఐ పెద్దలను ఆకట్టుకుంటోంది. అందుకే ఆయన పదవీ కాలాన్ని పెంచినట్లు తెలిసింది. రాబోయే ఆసియా కప్ కోసం భారత జట్టును ప్రకటించిన రెండు రోజులకే ఈ అప్‌డేట్ బయటికి రావడం గమనార్హం. టీమిండియా చీఫ్ సెలెక్టర్ అజిత్ అగార్కర్ పదవీకాలాన్ని భారత క్రికెట్ నియంత్రణ మండలి (బీసీసీఐ) పొడిగించింది. సెలెక్టర్ల కమిటీ ఛైర్మన్‌గా వ్యవహరించేందుకు ఆయనతో కుదుర్చుకున్న కాంట్రాక్టు వ్యవధిని 2026 జూన్ వరకు పొడిగించింది. దీనిపై కొన్ని నెలల ముందే బీసీసీఐ నిర్ణయాన్ని తీసుకున్నప్పటికీ, తాజాగా గురువారం రోజు ఈ విషయం బయటికి వచ్చింది. ప్రస్తుత సవాళ్లను ఎదుర్కొనేలా భారత క్రికెట్ జట్టును కూర్చడంలో అజిత్ అగార్కర్ చూపుతున్న నేర్పు, సమయ స్ఫూర్తి బీసీసీఐ పెద్దలను ఆకట్టుకుంటోంది. అందుకే ఆయన పదవీ కాలాన్ని పెంచినట్లు తెలిసింది. రాబోయే ఆసియా కప్ కోసం భారత జట్టును ప్రకటించిన రెండు రోజులకే ఈ అప్‌డేట్ బయటికి రావడం గమనార్హం. సీనియర్ మహిళలు, జూనియర్ పురుషుల భారత టీమ్‌లకు సంబంధించిన సెలెక్షన్ కమిటీల్లోనూ బీసీసీఐ కొత్త సభ్యులను నియమించనుంది. ఇందుకోసం దరఖాస్తులను ఆహ్వానించనుంది. భారత సీనియర్ మహిళల క్రికెట్ టీమ్ సెలెక్షన్ కమిటీ ఛైర్మన్ నీతూ డేవిడ్‌తో పాటు సభ్యులు ఆరతి వైద్య, మిథు ముఖర్జీల ఐదేళ్ల పదవీకాలం త్వరలో ముగియనుంది. భారత జూనియర్ పురుషుల టీమ్ సెలెక్షన్ కమిటీలో ప్రస్తుతం తిలక్ నాయుడు, రాణాదేవ్ బోస్, హర్విందర్ సింగ్ సోధి, పాథిక్ పటేల్, క్రిషేన్ మోహన్ ఉన్నారు.



ఈ కమిటీలోనూ బీసీసీఐ మార్పులు చేసే అవకాశాలు ఉన్నాయి. 2023 జూన్‌లో టీమ్ ఇండియా చీఫ్ సెలెక్టర్‌గా మాజీ పేసర్ అజిత్ అగార్కర్ బాధ్యతలను చేపట్టారు. నాటి నుంచి భారత జట్టు విజయాల్లో, సమయోచితంగా టీమ్‌ను కూర్చడంలో ఆయన కీలక పాత్ర పోషిస్తున్నారు. 2024లో టీ20 వరల్డ్ కప్‌ను, 2025 సంవత్సరం ఆరంభంలో ఛాంపియన్స్ ట్రోఫీని టీమ్‌ఇండియా గెల్చుకుంది. అంతకు ముందు 2023లో భారత్ వేదికగా జరిగిన వన్డే వరల్డ్ కప్‌లోనూ టీమ్‌ఇండియాను ఫైనల్‌కు చేర్చడంలోనూ చీఫ్ సెలెక్టర్ అగార్కర్‌దే ముఖ్య భూమిక. టీమ్‌ఇండియ టెస్ట్ జట్టు కెప్టెన్సీని శుభ్‌మన్ గిల్‌కు, భారత టీ20 టీమ్ కెప్టెన్సీని సూర్యకుమార్ యాదవ్‌కు ఇవ్వాలనే నిర్ణయాన్ని బీసీసీఐ తీసుకోవడంలోనూ ప్రధాన పాత్ర అగార్కర్‌దే. విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మ, రవిచంద్రన్ అశ్విన్‌ల రిటైర్‌మెంట్ ప్రభావం పడకుండా టీమ్‌ఇండియాను అగార్కర్ చాలా నేర్పుతో కూర్చారు. దీన్ని బీసీసీఐ గుర్తించింది. ప్రస్తుతం కోహ్లీ, రోహిత్‌లు కేవలం వన్డేల్లో ఆడుతుండగా, అశ్విన్ అన్ని ఫార్మాట్లకు గుడ్‌బై చెప్పాడు.



# కృతి శెట్టికి కోలీవుడ్ కలిసొచ్చేనా?

తెలుగు తెరపై అందమైన కథానాయికలుగా చాలామంది సందడి చేశారు. అయితే టీనేజ్ లోనే తెరపైకి వచ్చి .. మొదటిలో సినిమాతోనే ఒక ఊపు ఊపేసిన హీరోయిన్స్ చాలా తక్కువనే చెప్పాలి. అలాంటి అతికొద్ది మంది హీరోయిన్స్ లో కృతి శెట్టి ఒకరనే విషయాన్ని ఒప్పుకోవాలి. 'ఉప్పెన' సినిమాతో పరిచయమైన ఈ బ్యూటీ, కుర్రకారు మనసులలో మరో హీరోయిన్ లేకుండా చెరిపేసింది. ఈ మధ్య కాలంలో ఇంతటి అందమైన అమ్మాయి తారసపడలేదనే అంతా అనుకున్నారు. 'ఉప్పెన' సినిమా చూసిన టీనేజ్ కుర్రాళ్లంతా కృతి శెట్టి అభిమానుల జాబితాలో చేరిపోయారు. ఆమె ఫాలోయింగ్ ఒక రేంజ్ లో పెరిగిపోయింది. అందుకు తగినట్టుగానే మొదటి మూడు సినిమాలతోనే హ్యాట్రిక్ హిట్ కొట్టింది. అయితే ఆ తరువాతనే పరాజయాల పరంపర మొదలైంది. పెద్ద బ్యానర్లు .. క్రేజ్ ఉన్న హీరోలు .. అంతో ఇంతో కంటెంట్ ఉన్న సినిమాలు చేసినప్పటికీ ప్రయోజనం లేకుండా పోయింది. సక్సెస్ లేని చోట అవకాశాలు అడుగుపెట్టబోమనడం సహజమే కదా. తెలుగులో అవకాశాల కోసం ఎదురుచూస్తూ కూర్చోకుండా ఆమె కోలీవుడ్ కి తన మకాం మార్చింది. అక్కడ ప్రయత్నాలు ఫలించాయి. ప్రస్తుతం ఆమె చేతిలో మూడు తమిళ సినిమాలు ఉన్నాయి. కార్తీ .. రవి మోహన్ .. ప్రదీప్ రంగనాథ్ సరసన ఆమె మెరవనుంది. ఈ మూడు సినిమాలు భారీ బడ్జెట్ తో కూడినవే కావడం విశేషం. ప్రదీప్ రంగనాథ్ జోడీగా చేసిన 'లవ్ ఇన్సూరెన్స్ కంపెనీ' వచ్చేనెల 18న విడుదల కానుంది. ఈ మూడు సినిమాలలో ఏ రెండు హిట్ కొట్టినా కృతి మరింత స్పీడ్ అందుకునే ఛాన్స్ ఉంటుంది.



# 'కన్యా కుమారి' మంచి సినిమా అవుతుంది

%ప్రముఖ నటి మధు శాలిని సమర్పకురాలిగా చిత్రాన్ని ప్రేక్షకుల ముందుకు తీసుకువస్తున్నారు. రాడికల్ పిక్చర్స్ బ్యానర్ పై సృజన్ అట్టాడ రచన, దర్శకత్వం, నిర్మాతగా రూపొందించిన ఈ చిత్రంలో గీత్ సైని, శ్రీచరణ్ రాచకొండ ప్రధాన పాత్రల్లో నటించారు. ఈ చిత్రం ఆగస్టు 27న వి నాయక చవితి సందర్భంగా గ్రాండ్ గా రిలీజ్ కానుంది. ఈ సందర్భంగా మేకర్స్ ట్రైలర్ లాంచ్, ప్రీ రిలీజ్ ఈవెంట్ నిర్వహించారు. ట్రైలర్ లాంచ్ ఈవెంట్‌లో స్టార్ బాయ్ సిద్దు జొన్నలగడ్డ మాట్లాడుతూ "టీజర్ చాలా బాగుంది. శ్రీచరణ్, గీత్ చక్కగా నటించారు.క్యారెక్టర్స్‌లో ఒదిగిపోయారు. కచ్చితంగా ఇది చాలా మంచి సినిమా అవుతుందని నమ్మకం కలిగింది"అని అన్నారు. మూవీ సమర్పకురాలు మధు శాలిని మాట్లాడుతూ "సినిమా చాలా అద్భుతంగా వచ్చింది. శ్రీ చరణ్, గీత్ వాళ్ళిద్దరు కూడా అక్కడే పుట్టి పెరిగినట్టు నటించారు. బన్నీ వాసు సపోర్ట్‌తో ఈ సినిమాని రిలీజ్ చేస్తున్నాము. సృజన్ అద్భుతమైన సినిమాని మన ముందుకు తీసుకొచ్చారు. తప్పకుండా ఈ సినిమాని థియేటర్స్ లో చూసి ఆస్వాదించాలని కోరుకుంటున్నాను"అని తెలిపారు. డైరెక్టర్ సృజన్ మాట్లాడుతూ "సినిమాలో పాత్రలన్నీ కూడా రియల్ లైఫ్ నుంచి వచ్చినవే. ఈ సినిమాలో చాలా మంచి డ్రామా ఉంది"అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ శశి కుమార్ తిక్క, హీరోయిన్ గీత్ సైని, శ్రీ చరణ్ పాల్గొన్నారు.

# తన ఫిట్‌నెస్ సీక్రెట్ చెప్పిన అక్షయ్ కుమార్



బాలీవుడ్ నటుడు అక్షయ్ కుమార్ తన ఫిట్‌నెస్‌కు ఎంత ప్రాధాన్యతనిస్తారో అందరికీ తెలిసిందే. తాజాగా ఆయన తన ఆరోగ్య రహస్యాన్ని అభిమానులతో పంచుకున్నారు. ఆరోగ్యంగా ఉండటానికి తాను పాటించే ఒక ముఖ్యమైన నియమం సాయంత్రం 6:30 గంటలకల్లా రాత్రి భోజనం పూర్తి చేయడమని ఆయన వెల్లడించారు. ఇటీవల ఒక పుస్తకావిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్న ఆయన ఈ ఆసక్తికర విషయాలను తెలిపారు.రాత్రి త్వరగా భోజనం చేయడం ఎందుకు ముఖ్యమో అక్షయ్ కుమార్ వివరించారు. "మనం రాత్రి నిద్రపోతున్నప్పుడు కళ్లు, కాళ్లు, చేతులతో పాటు శరీరంలోని అన్ని భాగాలు విశ్రాంతి తీసుకుంటాయి. కానీ, మనం ఆలస్యంగా భోజనం చేయడం వల్ల కడుపు మాత్రం రాత్రంతా పనిచేస్తూనే ఉంటుంది" అని ఆయన అన్నారు. "మనం ఉదయం లేచేసరికి కడుపు విశ్రాంతి తీసుకునే సమయం వస్తుంది. కానీ మనం అల్పాహారం తినడంతో దానికి మళ్లీ పని మొదలవుతుంది. చాలా రోగాలకు మూలం కడుపేనన్న విషయం మనందరికీ తెలుసు" అని ఆయన పేర్కొన్నారు.రాత్రి 6:30 గంటలకు భోజనం చేయడం వల్ల, మనం నిద్రపోయే సమయానికి అంటే 9:30 లేదా 10 గంటలకల్లా ఆహారం పూర్తిగా జీర్ణమై కడుపు కూడా విశ్రాంతి తీసుకోవడానికి సిద్ధంగా ఉంటుందని ఆయన తెలిపారు. ఇదే తన ఆరోగ్య రహస్యమని, ఇలా చేయడం వల్ల రోగాలు దరిచేరవని సూచించారు. అంతేకాకుండా, తాను ప్రతి సోమవారం ఉపవాసం ఉంటానని అక్షయ్ కుమార్ మరో ఆసక్తికర విషయాన్ని వెల్లడించారు. "ఆదివారం రాత్రి భోజనం చేశాక, సోమవారం రోజంతా ఉపవాసం ఉండి మంగళవారం ఉదయం భోజనం చేస్తాను" అని ఆయన తెలిపారు.

# 'విశ్వంభర' గ్లింప్స్..

మెగా ఫ్యాన్స్ ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న ప్రెస్టీజియస్ మూవీ విశ్వంభర. చిరంజీవి లీడ్ రోల్ పోషిస్తుండగా.. బింబిసార ఫేమ్ వశిష్ట మల్లిడి సోషియో ఫాంటసీ అడ్వెంచర్ కథతో తెరకెక్కిస్తున్నారు. చిరంజీవి సరసన సౌత్ సినీ ఇండస్ట్రీ క్వీన్ త్రిష హీరోయిన్ గా నటిస్తున్నారు. ఆషిక రంగనాథ్ కీలక పాత్ర పోషిస్తున్నారు. బాలీవుడ్ నటుడు కునాల్ కపూర్ విలన్ రోల్ లో నటిస్తుండగా.. సురభి, ఇషా చావ్లా, రమ్య పసుపులేటి తదితరులు ముఖ్య పాత్రల్లో కనిపించనున్నారు పోషిస్తున్నారు. బీ టౌన్ బ్యూటీ మౌనీ రాయ్ స్పెషల్ సాంగ్ తో సందడి చేయనుండగా.. ఆస్కార్ విన్నింగ్ మ్యూజిక్ డైరెక్టర్ ఎం ఎం కీరవాణి సంగీతం అందిస్తున్నారు. యూవీ క్రియేషన్స్ బ్యానర్ పై విక్రమ్, వంశీ, ప్రమోద్ నిర్మిస్తున్న విశ్వంభర షూటింగ్ ఇప్పటికే పూర్తయింది. ప్రస్తుతం పోస్ట్ ప్రొడక్షన్ పనులు జరుగుతున్నాయి. అయితే ఇప్పటికే పలుమార్లు వాయిదా పడిన ఆ మూవీ.. ఇప్పుడు వచ్చే ఏడాది సమ్మర్ కు విడుదల కానుంది. ఆ విషయాన్ని చిరంజీవి స్వయంగా అనౌన్స్ చేశారు. ఇప్పుడు ఆయన బర్త్ డే (ఆగస్టు 22) సందర్భంగా గ్లింప్స్ ను గురువారం సాయంత్రం రిలీజ్ చేశారు మేకర్స్. ప్రస్తుతం సోషల్ మీడియాలో గ్లింప్స్ ఫుల్ వైరల్ అవుతోంది. సినీ ప్రియులను తెగ మెప్పిస్తోంది. సినిమాపై అంచనాలు పెంచుతోంది. వీఎఫ్ ఎక్స్ కు అధిక ప్రాధాన్యమిస్తూ మూవీ తెరకెక్కినట్లు గ్లింప్స్ బట్టి అర్థమవుతోంది. అయితే ఈ విశ్వంభరలో అసలేం జరిగిందో ఈ రోజైనా చెప్తావా? అంటూ ఓ పిల్లాడి మాటలతో గ్లింప్స్ ప్రారంభమైంది. ఆ తర్వాత ఒక్కడి స్వార్థం యుద్ధంగా మారి అంతులేని భయాన్నిచ్చింది. అంతకుమించిన మరణశాసనాన్ని రాసింది. కొన ఊపిరితో బతుకున్న ఓ సమూహం తాలూకు నమ్మకం.. అలసిపోని ఆశయానికి ఊపిరి పోసేవాడు ఒకడొస్తాడని.. అంటూ మెగాస్టార్ ను పరిచయం చేశారు. ఆ తర్వాత పిల్లాడు ఎవరినీ అడగ్గా.. చిరును రివీల్ చేశారు. అయితే గ్లింప్స్ లో డైలాగ్ హైలెట్ గా నిలిచింది.




# సినీ కార్మికుల సమ్మెకు శుభం కార్డు... వేతనాల పెంపునకు నిర్మాతల అంగీకారం



గత 18 రోజులుగా తెలుగు సినీ పరిశ్రమను స్తంభింపజేసిన కార్మికుల సమ్మెకు తెరపడింది. కార్మికుల వేతనాలను 22.5 శాతం పెంచేందుకు నిర్మాతలు అంగీకరించడంతో ఈ ప్రతిష్టంభన వీడింది. తెలంగాణ కార్మిక శాఖ ఆధ్వర్యంలో జరిగిన చర్చలు సఫలం కావడంతో, శుక్రవారం నుంచి సినిమా షూటింగులు తిరిగి ప్రారంభం కానున్నాయి.

వేతనాల పెంపు కోసం సినీ కార్మికులు సమ్మెకు దిగడంతో టాలీవుడ్‌లో చిత్రీకరణలన్నీ నిలిచిపోయాయి. ఈ సమస్య పరిష్కారానికి సీఎం రేవంత్ రెడ్డి చేసిన సూచన మేరకు ఫిల్మ్ ఛాంబర్, ఎఫ్‌డీసీ, కార్మిక శాఖ రంగంలోకి దిగాయి. నిర్మాతలు, ఫిల్మ్ ఫెడరేషన్ నాయకుల మధ్య జరిగిన త్రైపాక్షిక చర్చలు ఫలించాయి. ఈ సందర్భంగా నిర్మాత దిల్ రాజు మాట్లాడుతూ, ఇరు పక్షాలు ఒకరి సమస్యలను ఒకరు అర్థం చేసుకున్నాయని, సమస్య పరిష్కారానికి కృషి చేసిన ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలిపారు.ఈ ఒప్పందం వివరాలను కార్మిక శాఖ అదనపు కమిషనర్ గంగాధర్ వెల్లడించారు. కార్మికులు 30 శాతం వేతన పెంపు డిమాండ్ చేయగా, సుదీర్ఘ చర్చల తర్వాత 22.5 శాతం పెంపునకు ఇరువర్గాలు అంగీకరించాయని ఆయన వివరించారు. ఈ పెంపు మూడేళ్లలో దశలవారీగా అమలు కానుంది. రూ.2 వేల లోపు వేతనం ఉన్నవారికి మొదటి ఏడాది 15 శాతం, రెండో ఏడాది 2.5 శాతం, మూడో ఏడాది 5 శాతం చొప్పున పెంపు ఉంటుంది. అదేవిధంగా, రూ.2 వేల నుంచి రూ.5 వేల మధ్య వేతనం ఉన్నవారికి మొదటి ఏడాది 7.5 శాతం, రెండో ఏడాది 5 శాతం, మూడో ఏడాది 5 శాతం చొప్పున వేతనాలు పెరగనున్నాయి.

ఈ ఒప్పందాన్ని స్వాగతిస్తున్నామని, శుక్రవారం నుంచి కార్మికులందరూ విధులకు హాజరవుతారని ఫిల్మ్ ఫెడరేషన్ నాయకులు ప్రకటించారు. పరిశ్రమ అభివృద్ధికి ఈ నిర్ణయం దోహదపడుతుందని, ముఖ్యమంత్రికి వారు కూడా ధన్యవాదాలు తెలియజేశారు. తాజా ఒప్పందంతో టాలీవుడ్‌లో మళ్లీ సినిమా చిత్రీకరణలు ఊపందుకోనున్నాయి